# కరీంనగర్ వార్త

బుధవారం 21, డిసెంబర్ 2022 | 16 పేజీలు




## కేసీఆర్ కిట్లతో సరి..

# ఆర్థికసాయమేది..?

ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న గర్భిణీలు, బాలింతలు

రెండేళ్లుగా ఎదురుచూపులు..



2 లో..

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య మరింత పెంచేందుకు ప్రభుత్వం గత ఐదేళ్ల క్రితం కేసీఆర్ కిట్లు మరియు నగదు పురస్కారాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. బాలింతలు, గర్భిణీలు, నవజాత శిశువులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్ 2022-2023లో కేసీఆర్ కిట్ల పథకాన్ని అమలు చేయడానికి భారీ రూ.443 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జూన్ 2, 2017లో ఈ పథకాన్ని ప్రారంభించారు.

## డ్రగ్స్ టెస్ట్‌కు ఇస్తా...

# నిజాయితీగా బయటకు వస్తా



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** డ్రగ్స్ టెస్ట్ కోసం నారక్తం, బొట్టు కూడ ఇచ్చి తాను నిజాయితీగా బయటకు వస్తానని తెలిపారు. నిజాయితీగా బయటకు వచ్చిన తరువాత కరీంనగర్ కమాన్ చౌరస్తా వద్ద బండి సంజయ్ తన చెప్పుతో కొట్టుకునేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు సవాల్ విసిరారు.

2 లో..

- రక్తం కావాల? వెంట్రుకలు కావాల?
- నీవు కోరుకున్న డాక్టర్‌తో రా
- అవాస్తమని తేలితే చెప్పుతో కొట్టుకునేందుకు సిద్ధమేనా...
- బండి సంజయ్‌కు కేటీఆర్ సవాల్
- దమ్ముంటే కరీంనగర్‌కు బండి ఏం చేశాడో చెప్పాలి
- చాతనయితే సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ తేవాలి
- సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

## నేడు సివిల్ సప్లయ్ కార్పోరేషన్ చైర్మన్‌గా

# పదవీ బాధ్యతలు చేపట్టనున్న సర్దార్



**కరీంనగర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కన్సూమర్,సివిల్ సప్లయ్ కార్పోరేషన్ చైర్మన్‌గా సర్దార్ రవీందర్ సింగ్,బుధవారం(నేడు) పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. మంగళవారం సర్దార్ రవీందర్ సింగ్ ప్రెస్‌నోట్ విడుదల చేశారు. తెలంగాణ సివిల్ సప్లయ్ భవన్, ఎర్రంమంజిల్ హైదరాబాద్‌లో, బుధవారం ఉదయం 11.30 నిమిషాలకు కార్పోరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేసి, ఆశీర్వదించాలని కోరారు.

## సింగరేణి సీఎండి పదవీకాలం

# పొడిగింపుకు కసరత్తు..?

2 లో..

రాష్ట్రం సుముఖత అంతర్యంకు నిధుల కేటాయింపులేనా

నిధుల తరలింపుతో సంస్థ కనుమరుగే

**రామగిరి, డిసెంబర్20, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ సీఎండిగా నడిమెట్ల శ్రీధర్ గత 2015 జనవరి నుంచి రాష్ట్ర సీఎం ప్రత్యేక శ్రద్ధతతో కొనసాగుతున్న విషయం విధితమే, కాగా సీఎండి శ్రీధర్ పదవీకాలం మరో ఏడాదికాలం పొడిగింపుకు కసరత్తు సాగుతున్నట్లు వీశ్వసనీయంగా తెలుస్తోంది.? వివరాల్లోకి సింగరేణి సంస్థలో కేంద్ర ప్రభుత్వం వాటా 49కాగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా 51లతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల పరిధిలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి నడుస్తుంది.







# కేసీఆర్ కిట్లతో సరి.. ఆర్థికసాయమేది..?

మొదటి పేజీ తరువాయి...

గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించేలా ప్రోత్సహించడం మరియు "సి" సెక్షన్ శస్త్ర చికిత్సలను నిరుత్సాహపరచడం ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం. ఆపరేషన్లు మహిళల ఆరోగ్యంపైన వారి కుటుంబంపై ఆర్ధిక ప్రభావం చూపుతుంది. గర్భిణీలకు దశలవారీగా ఆర్థికసాయంగా మగ బిడ్డ పుడితే రూ.12 వేలు, ఆడబిడ్డకు రూ.13 వేలు నగదు అందిస్తూ వచ్చింది. కొన్నాళ్ళు ఈ పథకం సజావుగా సాగింది. రెండేళ్లుగా ప్రసవం జరిగిన వెంటనే కేసీఆర్ కిట్లను ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అందజేస్తున్నారు తప్పితే వారికి నగదు ఇవ్వడం లేదు. దీంతో గర్భిణీలు, బాలింతలు వేలాది మంది కాళ్లు అరిగేలా ప్రభుత్వ ఆసుత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కేవలం సిరిసిల్ల జిల్లా ప్రధాన ఆసుపత్రిలోనే ఏప్రిల్ 2021 నుండి నవంబర్ 2022 వరకు 5251 డెలివరీలు జరిగాయి. ఇందులో నగదు పురస్కారానికి 4556 గర్భిణీలు అర్హులు. వీరందరికి నగదు ఇంతవరకు అందలేదు. 4650 మందికి కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. పెండింగ్ డెలివరీ పేమెంట్స్ జిల్లా ఆసుపత్రిలో 3977 మందికి ఇంకా ఇంతమంది బాలింతలకు నగదు అందాల్సి ఉంది అని అధికారులు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలోనే రెండేళ్లుగా 3 వేలకు పైగా లబ్ధిదారులకు నగదు పురస్కారాలు అందాల్సి ఉంది. ఈ కారణంగా గతంలో ఎన్నో ప్రశంసలు



అందుతున్న ఈ పథకం ప్రస్తుతం విమర్శల పాలవుతోంది. ఈ పథకం 4 విడతల్లో ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని గర్భిణీలకు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. గర్భిణీలు ఐదు నెలలలోపు రిజిష్టర్ చేసుకొని కనీసం రెండుసార్లు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకుంటే మొదటి విడత రూ.3 వేలు జమ చేస్తారు. అనంతరం పాప లేదా బాబు పుట్టిన తర్వాత మూడున్నర నెలల్లో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించిన తర్వాత, 9 నెలల్లో టీకాల అనంతరం విడతల వారీగా ఆర్థికసాయం అందజేస్తారు. అయితే రెండేళ్లుగా ప్రసవం తర్వాత కేసీఆర్ కిట్లు మాత్రమే అందజేస్తుండగా ఆర్థికసాయం ఇవ్వడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

# డ్రగ్స్ టెస్ట్‌కు ఇస్తా...నిజాయితీగా బయటకు వస్తా

మొదటి పేజీ తరువాయి...



సిరిసిల్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు బండి సంజయ్ మనిషా...పశువా అంటూ విరుచుకుపడ్డారు. రాజకీయంగా ఎదుర్కొనలేని దద్దమ్మలు వేట కుక్కలను ఉసిగొల్పుతున్నాయని ధ్వజమెత్తారు. పాల్త్ మాటలు, రాజకీయాలు ఎందుకు.. చెప్పుతో కొట్టుకునేందుకు సిద్దమయితే ఇక్కడే ఉంటా దమ్ముంటే డాక్టర్‌ను తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. తమ ప్రత్యర్థులు తెల్లారి లేవగానే కెసిఆర్‌ను తిట్టడం తప్ప చేసిన మంచి పని లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గత ఎనిమిదన్నర సంవత్సరాలుగా కెసిఆర్ నాయకత్వంలో ప్రగతి శీల పద్ధతిలో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాక ముందు సెస్ పరిధిలో 34 విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఉండేవని తెలంగాణ వచ్చిన తరువాత 51 కోట్లతో 34 సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మరో ఐదు కొత్త సబ్ స్టేషన్‌లు ఏడున్నర కోట్లతో త్వరలో ప్రారంబించుకోబోతున్నట్లు తెలిపారు. సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయం పాటించినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 15 స్థానాల్లో బలహీనవర్గాలకు 9 స్థానాలను కేటాయించినట్లు తెలిపారు. మార్కెట్ కమిటిల్లో మహిళలకు, వైన్స్ షాపులలో రిజర్వేషన్‌లు కూడ కల్పించినట్లు గుర్తు చేశారు. సెస్ పరిధిలో నేతన్నలకు 50 శాతం విద్యుత్ సబ్సీడి ఇస్తున్నామని అలాగే నాణ్యమై విద్యుత్‌ను సరఫరా చేస్తూ ముందుకు వెళుతున్నామని పెర్కొన్నారు. రైతులకు, నేతన్నలకు మేలు చేసే బిఆర్ఎస్ మద్దతు ఇస్తున్న అభ్యర్థులకు గెలిపించాలని కెటిఆర్ కోరారు. ఈ ఎన్నికల్లో ప్రత్యర్థులకు విమర్శలు తప్ప చెప్పుకోవడానికి ఏం లేవన్నారు. తెలంగాణ ఏర్పడ్డకా ఏం జరిగిందో రైతులు, నేతన్నలు, ఆసాములు ఆలోచించాలన్నారు. దుర్భిక్ష ప్రాంతంగా ఉన్న సిరిసిల్లను దాన్యాపు రాశుల బండగారంగా మార్చామని మంత్రి చెప్పారు. ఎర్రటి ఎండల్లో కూడ చెరువులు మత్తడి దూకుతున్నాయంటే అది కెసిఆర్ ఘనత అన్నారు. బిజెపి నాయకులకు దమ్ముంటే నేతన్నలకు చేసిన ఒక మంచి పని చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌కు చాతనయితే సిరిసిల్లకు మెగా పవర్ లూం క్లస్టర్‌ను తేవాలని మంత్రి డిమాండ్ చేశారు. అడ్డమైన చట్టాలు తెచ్చి 13 నెలల పాటు రైతులను అరిగోస పెట్టి వందలాది మందిని చంపిన ఘనత కేంద్రానిదేనన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ భైంసాను దత్తత తీసుకుంటానని చెప్పాడని నిన్ను గెలిపించిన కరీంనగర్‌కు చేసిన మంచి పనులు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లకు పవర్‌లూం మెగా క్లస్టర్ కావాలని గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రంలోని అడ్డమైన మంత్రుల వద్దకు పోయి దండం పెట్టిన స్పందన లేదని ఆరోపించారు. దమ్ముంటే సంజయ్ సిరిసిల్లకు మెగా పవర్ లూం క్లస్టర్ ఇప్పించాలని మంత్రి కెటిఆర్ డిమాండ్ చేశారు. నిజంగా నువు హిందువయితే, హైందవదర్మం మీద ప్రేమ ఉంటే వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం అభివృద్దికి 500 కోట్లు ప్రధానమంత్రితో మాట్లాడి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఉత్త సొల్లు పురాణం, మాటలు తప్ప ఏం లేదని మంత్రి ఎద్దెవా చేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నపుడు తప్పించుకుని తిరుగుడు కాదని నాలుగు పైసలు తెచ్చి ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. సిఎం కెసిఆర్‌ను తిడితే ఓట్లు రావని మేము చేసే పనుల కంటే పెద్ద పనులు చేసి చూపించాలని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని దేశంలో ఎవరు పట్టించుకోవడం లేదని తాము కూడ పట్టించుకునే స్థితిలో లేమన్నారు. నలుగురు గుజారాతీలు డిల్లీలో చక్రం తిప్పగ లేనిదీ తెలంగాణ వారు జాతీయ పార్టీ పెడితే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణలో జరిగిన మంచి పనులను దేశంలో చేయాలనే సంకల్పంతో కెసిఆర్ డిల్లీతో యుద్దానికి భయలుదేరారని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. మన తెలంగాణ బిడ్డ కెసిఆర్ జాతీయ పార్టీ పెడితే ఇక్కడ ప్రతిపక్షాలకు నొప్పెంటంటూ విమర్శించారు. కెసిఆర్ దార్మికుడని అన్ని మంచి పనులు అద్భుతంగా చేసిన నాయకునికి అందరు అండగా ఉండాలని కోరారు. బిఆర్ఎస్ అట్టర్ ఫ్లాప్ అని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించడాన్ని మంత్రి ఖండించారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటున్న మహరాష్ట్ర, కర్నాటకలో అనేక గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలనంటుర్నారంటే ఎవరు అట్టర్ ఫ్లాపో తెలుస్తుందన్నారు. తలరాత రాసేది ప్రజలని వారి తీర్పుకోసం ఎదురు చూద్దమన్నారు. ఈ సారి రైతుబందుతో రైతుల ఖాతాల్లో 65 కోట్లు జమ చేసినట్లు అవుతుందన్నారు. 66 లక్షల మంది రైతుల ఖాతాల్లో త్వరలో రైతుబందు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులను ఆదుకునే మంచి సిఎం కెసిఆర్ కన్నా దేశంలో ఎవరున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, పవర్‌లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండి పదవీకాలం పొడిగింపుకు కసరత్తు..?

మొదటి పేజీ తరువాయి...



ఈ సంస్థలో సీఎండీగా నడిమెట్ల శ్రీధర్ 2015నుంచి కొనసాగుతున్న విషయం విధితమే. కాగా ఆయన 2015నుంచి కొనసాగుతున్న ఈక్రమంలో 2017తో రెండేళ్లతో పదవీకాలం పూర్తి కావడం జరిగింది. అయినప్పటికీ అప్పటి నుంచి ఆయనను మళ్ళీ కొనసాగించడంకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలు దఫాలుగా ఎక్స్‌టేన్షన్ ఇస్తూ వస్తున్నారు. అయితే అప్పట్లోనే అంటే 2021లోనే ఆయనను వేరే శాఖకు మారుస్తారని అందురూ భావించారు. ఎందుకంటే ఒక అధికారి సింగరేణిలో సీఎండీగా ఆరేళ్లపైగా పని చేస్తున్నారని, ఇంతకముందు ఎవ్వరు పని చేయలేదని ఇలా కొనసాగడం వల్ల సంస్థ పారదర్శకత దెబ్బతినడంతో పాటు, రాజకీయ జోక్యంపెరిగి సంస్థలో ఇబ్బందులు ఎదురైతవని పలు కార్మిక సంఘాల, రాజకీయ నాయకులు, విశ్లేషకులు భావించారు. అదే విధంగా ఆరేళ్లకుపైగా కొనసాగడంపట్ల కేంద్రం కూడా సుముఖత చూపలేదు. అదే విధంగా వివిధ కార్మిక, రాజకీయా సంఘాల్లోని నాయకుల్లోంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వెలువడింది. ఆయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సీఎస్ సోమేశ్‌కుమార్ గత జనవరి 5న మరో ఏడాదికాలం పొడిగించి ఆయనను కొనసాగించడంకు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈక్రమంలో పలువురు కార్మిక, రాజకీయ నాయకులు, పలువురు విశ్లేషకులు వ్యతిరేకించినా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైకరితో ఆయనను కొనసాగించడం జరిగింది. అయితే ఈక్రమంలో పొడిగించిన ఏడాదికాలం ఈ నెల డిసెంబర్ 31తో ముగియనుండగా మరో ఏడాదికాలం పదవీకాలంను పొడిగించడంకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ కసరత్తుకు ఆదేశించినట్లు.? దీంతో సీఎస్ కేంద్రం నుంచి, కార్మిక, రాజకీయ, తదితర నుంచి ఎలాంటి వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలతో ఉతర్వుల విడుదలకు కసరత్తు చేస్తున్నట్లు, ఈఉతర్వులను డిసెంబర్ 31లోపు జారీ చేయడం జరుగుతుందని విశ్వసనీయంగా తెలిసింది. ఏది ఏమైనా 31వరకు వేచి చూడాలి.

### రాష్ట్రం సుముఖత అంతర్యంకు నిధుల కేటాయింపులేనా.?

అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం, అనంతరం ఏర్పడిన టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వంలోని సీఎం రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సింగరేణిలో నిధులు భారీ స్థాయిలో విరాళా రూపంలో, అదే విధంగా సామాజిక బాధ్యతలో సంస్థ ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధికి సంబంధించిన నిధులను సింగరేణి పరిధిని దాటి వేరే జిలాల్లో అభివృద్ధి పనులకు తరలించడం జరుగుతంది. ఈక్రమంలో ప్రభుత్వంకు పరోక్షంగా సింగరేణిలోని సీఎండీ సహకారంను అదునుతో సామాజిక బాధ్యత పేరుతో నిధుల తరలింపూ కొనసాగుతుందని నాయకుల్లోంచి వినిపింస్తోంది. దీనిపై కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అనేక సందర్భాల్లో వ్యతిరేకంగా మాట్లాడటం జరిగింది అయినప్పటికీ సీఎండీ పలు దఫాలుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు, పథకాలకు విరాళంగా కొన్ని కోట్ల నిధులను వెచ్చించడం జరుగుతుంది. ఈక్రమంలో ఆయన సీఎండీగా ఉంటేనే సంస్థలోని నిధులను కేటాయించడంకు అనువుగా ఉన్నాడనే దృఢనమ్మకంతో రాబోయ్యే తదితర అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వంకు వివిధ రూపాల్లో తరలించడంకు అనువుగా ఉంటుందని, అలాగే ఈయన ప్రభుత్వంకు విధేయుడుగా ఉంగటం వంటివి జరుగుతున్నాయని తెలుస్తోంది. అందుకే ఈయనను కొనసాగించడంకు రాష్ట్ర ప్రభుత్వ సీఎం సుముకుతంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

### నిధుల తరలింపుతో సంస్థ కనమరుగే.?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సింగరేణి సంస్థ నిధులను కేవలం సమాజిక బాధ్యతలో భాగంగా మాత్రమే కొంత వరకు ఆయా ప్రభుత్వాలకు కేటాయించి సింగరేణి సమాజిక బాధ్యత అనే ఉనికిని చాటుకుంది. కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలకు, పలు పథకాలకు భారీ స్థాయిలో నిధులను సమకూర్చడం తెలంగాణ రాష్ట్రంకు, రాష్ట్రంలోని పాలకులు సంతోషించదగ్గ విషయమే, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వేలకోట్లలో లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థ ఇప్పుడు అప్పుల ఊబిలో కురుకుపోతుంది. దీంతో సంస్థ రాబోయ్యే రోజుల్లో ప్రభుత్వరంగ సంస్థగా కనుమరుగై ప్రయివేట్ పరం కానున్నదనేది జగమెరుకు సత్యం. ఈ సత్యంను గ్రహించిన కార్మికులు, కొన్ని కార్మిక సంఘాల నాయకులు (ప్రసుత్తం గెలిచిన సంఘం)తో పాటు ఏం చేయలేని దుస్థితిలో ఉన్నారని తెలుస్తోంది. ఏందుకంటే సింగరేణిలో ప్రతిధి రాజకీయ జోక్యంతో ముడిపడింది. దీంతో రాబోయ్యే రోజుల్లో సింగరేణిలోని కార్మికులకే కాదు, సింగరేణిలోని అధికారులకు గడ్డు పరిస్థితే, చివరకు సింగరేణి అనే పేరు అని ప్రయివేట్ పరం ఆ తరువాయి కనుమరుగేనని పలు విశ్లేషకులు భావిస్తున్నారు.

## రక్తహీనత,సిజేరియన్లపై అవగాహన కల్పించాలి

**- 3.50 లక్షల మందికి అనిమియా పరీక్షలు - ఇంచార్జీ కలెక్టర్ గరిమా అగర్వాల్**

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** రక్తహీనత,సిజేరియన్ ప్రసవాలపై మహిళల్లో అవగాహన కల్పించి,చైతన్యవంతులను చేయాలని,జిల్లా ఇంచార్జీ కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు.మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఐసిడిఎస్,వైద్య శాఖ అధికారులు,ఏఎస్‌సిఐ బృంద సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నాలుగు రోజులుగా పర్యటిస్తున్న ఏ.ఎస్.సి.ఐ డాక్టర్ సుబోద్ (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలెజ్ ఆఫ్ ఇండియా) టీం సభ్యులతో మాట్లాడుతూ,కరీంనగర్‌ను అనిమియా (రక్తహీనత) ముక్త్ జిల్లాగా మార్చాలనే ఉద్దేశ్యంతో,ఏ-షీల్డ్ అనే మొబైల్ యాప్‌కు రూపకల్పన చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో 5.50 లక్షల మందికి హెమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించడం



జరిగిందని అన్నారు.ప్రతి రోజు ఆశా కార్యకర్తలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా గ్రోత్ మానిటరింగ్ వంటి కార్యక్రమాలు,హెచ్.బి.పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రతిరోజు ఆశా కార్యకర్త ద్వారా 20 మందికి హెచ్.బి.పరీక్షలను నిర్వహించి వాటి వివరాలను యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఒక కిట్ ద్వారా 500 మందికి పరీక్షలను నిర్వహించవచ్చని తెలిపారు.అదే విధంగా గర్భిణిగా గుర్తించబడిన నాటి నుండి ప్రసవం వరకు వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు,వారి వివరాలను కెసిఆర్ కిట్ అనే వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరుగుతుందని వెల్లడించారు. గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందిచడం జరుగుతుందని, సాధారణ ప్రసవంపై అవగాహన కల్పించడంతో పాటు పుట్టిన పిల్లలకు కేసిఆర్ కిట్ పథకాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.మహిళల అభివృద్ధి,ఆరోగ్యం గురించి మరిన్ని కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.ఏ షీల్డ్ భవిష్యత్తు కార్యాచరణపై బృందంతో చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జువేరియా,జిల్లా సంక్షేమ అధికారి సబిత,ఏఎస్‌సిఐ టీ లీడర్ సుబోత్,టీం ఆఫ్ ఆర్గనైజేషన్ నిర్వాహకుడు చైతన్యలు పాల్గొన్నారు.

# క్వార్టర్లను ఎంపికకు కమిటీ పర్యటన

<u>రామగిరి, డిసెంబర్20, ప్రభాతవార్త</u>

సింగరేణి సంస్థ అవిర్భావ వేడుకల్లో బహుమతులు ఇవ్వడంకు పర్యావరణహితంగా ఉండే కార్మికులకు, అధికారులకు కేటాయించిన వివిధ ఉత్తమ క్వార్టర్లను మంగళవారం ఎంపిక కమిటీ పరిశీలించింది. వివరాల్లోకి వేళ్ళితే ఈ నెల 23న రామగిరి మండలంలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించే సంస్థ అవిర్భావ వేడుకల్లో ఉత్తమ పర్యావరణహితంగా ఉండే క్వార్టర్లను (ఎంపిక కమిటీ కన్వీనర్) ఆర్జీ3 ఇంచార్జ్ ఎస్ఓటూ జీయం సిహెచ్.వెంకటరమణ, గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యలు క్వార్టర్లో ఉన్న వివిధ పచ్చని



పూలచెట్లను, ఆవరణలో పరిశుభ్రత, విధ్యుత్ వాడకం తదితర అంశాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఉత్తమ పర్యావరణహితంగా ఉండే క్వార్టర్లను పరిశీలించి వివరాలోను నమోదు చేసుకున్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో నమోదు చేసుకున్న వివరాలను కమిటీ ఆధ్వ ర్యంలో పరిశీలించి ఉత్తమ పర్యావరణహితంగా ఉన్న క్వార్టర్ కార్మికులకి సంస్థ అవిర్భావ వేడుకల్లో బహుమతులను జీయంల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరుగు తుంది. ఈ ఎంపిక పర్యాటనలో పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, సివిల్ ఎస్ఈ పద్మరాజు, ఓసి2 పర్యావరణ అధికారి టీ.నాగేశ్వర్‌రావు, రెసిడెన్షి యల్ కమీటీ సభ్యులు కేశవరావు, బత్తుల రమేష్, రామారావు, బొడ్డు వినయ్ కుమార్, శ్రీకాంత్‌రావు, తదితరులున్నారు.

## వైభవంగా అవిర్భావ వేడుకలుండాలి-జీయం టివిరావు

<u>రామగిరి, డిసెంబర్20, ప్రభాతవార్త</u>



సెంటీనరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో 23న నిర్వహించే వేడుకలు అంగరంగా వైభవంగా ఉండాలని ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వరరావు మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల ఆధ్వర్యంలో సెంటీనరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో వేడుకలను నిర్వహించడంకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 23న నిర్వహించే వేడుకలు అంగరంగా వైభవంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఏర్పాట్లలో ఏలాంటి వెనకడుగు వేయ్యకుండా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వేంట సివిల్ ఎస్ఈ పద్మరాజు, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, డివైసిఎం కావూరి మారుతి, తదితరులున్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### - సెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

<u>రుద్రంగి, ప్రభాతవార్త :</u>



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రుద్రంగి సెస్ డైరెక్టర్ అభ్యర్థి అల్లూరి సంతోష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కోరారు. రుద్రంగి మండల కేంద్రంలో సెస్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్లూరి సంతోష్‌రెడ్డి తరపున కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌తో కలిసి పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి టార్చిలైట్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పల్లి గంగాధర్, గండి నారాయణ, గంధం మనోజ్, తర్రె లింగం, దాసు, అభిలాష్, పర్శయ్య, పుటుకపు మైపాల్‌రెడ్డి, ఒద్దారపు ఆనంద్, పూదరి మైపాల్, అరవింద్, దిలీప్, సన్ని, దయ్యాల నర్సన్న, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్టుషాపులకు వైన్స్ నిర్వహకులు మద్యం విక్రయించవద్దు

### -ఎంపీపీ చంద్రయ్యగౌడ్

<u>కోనరావుపేట,ప్రభాతవార్త</u>

బెల్టుషాపులకు వైన్స్ నిర్వహకులు మద్యం విక్రయించవద్దని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ అన్నారు.మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో ఉన్న మూడు వైన్స్‌షాపులు గ్రామాల్లో ఉన్న బెల్టుషాపులకు మద్యం విక్రయించవద్దనీ, లేని పక్షంలో అబ్కారీ శాఖ వారితో దాడులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బెల్టు షాపుల్లో మద్యం విచ్చలవిడిగా మద్యం లభించడంతో ఉదయాన్నే మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. అందుకే కేవలం వైన్స్ షాపుల్లో ఉన్న మద్యంను అమ్ముకోవాలి, కానీ బెల్టుషాపులకు మాత్రం విక్రయించవద్దనీ, లేని పక్షంలో వైన్స్‌షాపుల నిర్వహకుల పై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఎన్నికల సమయంలో మరింత బెల్టుషాపుల్లో మద్యం దొరికితే ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఇప్పటికైనా వైన్స్‌షాపు నిర్వహకులు బెల్టుషాపులకు మద్యం విక్రయించవద్దని ఎంపీపీ చంద్రయ్య హెచ్చరించారు.

## పురుగుల మందు సేవించి ఒకరు మృతి

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



ముత్తారం మండల కేంద్రానికి చెందిన వీర్ల ఓదెలు (42) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఓదెలు భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు...ఓదెలు గత ఐదు సంవత్సరాల నుంచి మద్యం తాగుతూ బానిస య్యాడని తెలిపారు. ఈ క్రమంలో గతంలో రెండు సార్లు మద్యం తాగిన మత్తులో పురుగుల మందు సేవించగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా బాగయ్యాడని తెలిపారు. ఈ నెల 17న తాను కూలి పని చేసేందుకు ఇంటి నుంచి వెళ్లగా, తన భర్త అప్పటికే తాగిన మైకంలో పురుగుల మందు సేవించాడని తెలిపారు. దీన్ని గమనించిన తన కూతురు వీర్ల సరిత తన కుమారునికి రాజుకు ఫోన్ ద్వారా తెలిపినట్లు పేర్కొన్నారు. హుటాహుటిన ముత్తారం ప్రభుత్వ ఆసుత్రికి తరలించగా, అక్కడి నుంచి పెద్దపల్లికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు ముత్తారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి పడి పూజ మహోత్సవం

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>



అయ్యప్పస్వామి మండల దీక్షలో భాగంగా పట్టణంలోని గాంధీరోడ్‌లో గుంటుక రమేష్ స్వామి స్వగృహంలో అష్టాదశ కలశ మహా పడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాముశర్మ శ్రీఅయ్యప్పస్వామి, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతిభిషేకాలు, అభిషేకార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ పడిపూజ మహోత్సవంలో అర్చకులు తిగుళ్ల విశ్వకర్మ, వినయ్ శర్మ, గురుస్వాములు చిదురాల నారాయణ, గడ్డం మధు, గురుస్వా ములు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు. .

## నేరాలు-దారుణాలు



## ఏఐటియూసీ ఆల్ ఇండియా మహాసభల్లో ఆర్జీ3 నాయకులు

<u>రామగిరి, డిసెంబర్20, ప్రభాతవార్త</u>



కేరళలో రెండు రోజులుగా జరుగుతున్న ఆల్ ఇండియా ఏఐటియూసీ మహాసభల్లో మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏఐటియూసీ నాయకులుపాల్గొన్నారు. వివరాల్లోకి వేళ్ళితే కేరళ రాష్ట్రంలోని అలప్పి అనే ప్రాంతంలో ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ అమరజిత్ కౌర్ అధ్యక్షతన గత రెండు రోజులుగా మహాసభలు జరుగుతున్నాయి.యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వాసీరెడ్డి సీతారామయ్యతో పాటుఆర్జీ3 ఏరియాకు చెందిన అలాగే భూపాల్‌పల్లి, రామకృష్ణపూర్ వివిద ఏరియాలకు చెందిన నాయకులు పాల్గొన్ని మహాసభలను విజయవంతం చేశారు.

## మెషిన్ లెర్నింగ్‌పై విద్యార్థులకు అవగాహన

<u>రామగిరి, డిసెంబర్20, ప్రభాతవార్త</u>



మండలంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలోని విద్యార్థులకు మెషిన్ లర్నింగ్ అప్లికేషన్‌పై అవగాహన కార్యక్రమంను మంగళవారం నిర్వ హించారు. వివరాల్లోకి వేళ్ళితే మండలం లోని సెంటీనరీకాలనీలో గల మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలో ఒక్క రోజు వర్క్‌షాపు కార్యక్రమంను చేప్పట్టారు. కాగా ఈ వర్క్‌షాపు కార్యక్ర మంను ముందుగా ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఈకార్యక్రమంకు ముఖ్య అతిథిగా హైదరబాద్‌లోని ఇక్ఫై యూనివర్‌సిటీకి చెందిన అసోసియట్ ప్రొఫెసర్ కె.అదినారాయణరెడ్డి హాజరై విద్యార్థులకు అవగాహణను కల్పించారు. అవగాహణలో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్‌పై విద్యార్థులకు మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్‌పై వివరించారు. అనంతరం మెషిన్ లెన్నింగ్ ఉపయోగాలు మెషిన్ లెర్నింగ్ టైప్స్, ఆటోమిటిక్ టూల్, ఫ్రీ ప్రాసెసింగ్ టేక్నిక్స్‌పై విద్యార్థులకు అవగాహణను కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, రవికూమార్, సిఎస్సి, సి ఎస్ఎంలకు చెందిన ద్వితీయ, తృతీయ, తదితర విద్యార్థులు పాల్గోన్నారు.

## హత్య చేసిన నిందితులు ఆరెస్ట్

<u>పెగడపల్లి - ప్రభాతవార్త :</u>



మండలం లోని దోమల కుంట గ్రామానికి చెందిన నక్క గంగవ్వను (45) ఈ నెల 18న దారుణ హత్య చేసిన నిందితులు ఆమె భర్త నక్క రమేష్ (48), మామ నక్క రాయమల్లు (70) లను మంగళవారం ఆరెస్టు చేసినట్లు మల్యాల సిఐ రమణ మూర్తి తెలిపారు. విలేఖరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ నిందితుడి మృతురాలి మధ్యన కుటుంబ, భూముల విషయంలో గొడవలు జరుగగా గతంలో కూమారున్ని హత్య చేసి జైలుకు వెళ్లి వచ్చిన రమేశ్ తన భార్యతో వ్యవసాయ భూమి సాగు విషయంలో గొడవపెట్టుకునేవాడు. మృతురాలు తన పొలంలో నాటు వేస్తుండగా ఆదను చూసి ఆమెను హత్య చేయాలని తన తండ్రి రాయమల్లు ప్రోత్సా హంతో తన వెంట తెచ్చిన కత్తితో తన భార్య గంగవ్వను కడపులో పొడువగా ఆమె అక్కడిక్కడే మృతిచెందిదన్నారు. నిందితులు నేరం చేసిన తర్వాత దగ్గర చెట్ల పొదలలో ఉండి సోమవారం రాత్రి ఇంటికి వచ్చి పారిపోదాం అనుకోగ ఇట్టి సమాచారం తెలుసుకున్న మల్యాల సిఐ రమణమూర్తి, ఎస్ఐ శ్వేత, పోలీసు సిబ్బంది నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి కత్తి, రక్తపు మరకల బట్టలు స్వాధినం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ కేసులో 24 గంటలలో నిందితులను పట్టుకున్న సిఐ రమణమూర్తి, ఎస్ఐ శ్వేత, సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్లు మహేష్, ఎల్లయ్య, ఉదయ్, సాగర్, సంపత్, రమాదేవి లను ఎస్పీ సింధు శర్మ, డిఎస్పీ ప్రకాష్ అభినంధించారు.

# తక్షణమే విద్యుత్ మరమ్మత్తులు చేపట్టాలి

**- విద్యుత్ అధికారులను నిర్బంధించిన ఖానాపూర్ గ్రామస్థులు**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



గత 6నెలల క్రితం వచ్చిన గోదావరి వరదల మూలంగా దెబ్బతిన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, స్థంబాలను, విద్యుత్ వైర్లను తక్షణమే మరమ్మత్తులు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన ప్రజలు,రైతులు మంగళవారం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. గత జూన్, జూలై నెలల్లో వచ్చిన గోదావరి వరదల మూలంగా ఖానాపూర్ గ్రామశివారులో అనేక విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయని అదేవిధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయని, విద్యుత్ లైన్లు పనికి రాకుండా పోయాయని వారు పేర్కొన్నారు. దీనితో ఖరీఫ్ సీజన్‌లో రైతులు అనేకవిధాలుగా పంట దిగుబడి నష్టపోయారని ప్రస్తుతం రబీసీజన్ ప్రారంభం కానుండటంతో ఇదే పరిస్థితి ఉంటే తాము బోర్ మోటర్ల కింద పంటలు పండించుకునే పరిస్థితి లేదన్నారు. దీని గురించి విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవటం లేదని వారు పేర్కొన్నారు. ఖానాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేసిన గ్రామస్థులు, రైతులు అక్కడే ఉన్న విద్యుత్ సిబ్బందిని గదిలో పెట్టి తాళంవేసి నిర్బంధించారు. దాదాపు గంటసేపు ఆందోళ చేసిన అనంతరం అధికారులను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ఖానాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో గోదావరి వరదల మూలంగా దెబ్బన్న విద్యుత్ ట్రాన్ స్ఫార్మర్లను, విదు యత్ స్థంబాలను, విద్యుత్‌లైన్లను త్వరితగతిన మరమ్మత్తులు చేసి రైతులకు వేసంగి పంటలకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని వారు రైతులకు హామి ఇచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ సర ్పంచ్‌లు సీమంతుల ఓదెలు, దొరగోల్ల శ్రీనివాస్ యాదవ్‌తో పాటు గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# రెబ్బల్ దేవుపల్లిలో తుంగాని రాజన్న ఎన్‌కౌంటర్‌కు 37 ఏళ్ళు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన తుంగాని రాజన్న అలియాస్ గోపన్న అప్పటి పెద్దపల్లి ఏరియా పీపుల్స్ వార్ పార్టీ దళ నాయకుడిగా పనిచేస్తున్నారు. సుల్తానాబాద్ పరిధిలోని రెబ్బల్‌దేవ్ పల్లిలో 1985 డిసెంబర్ 20న సాయంత్రం సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్ ఘటనకు మంగళవారానికి 37 ఏళ్ళు నిండాయి. 1985 సంవత్సరం నాలుగు గంటల వరకు అంతా నిశ్శబ్ధం ఆ తర్వాత పెద్ద శబ్దాలతో తుపాకుల మోతతో జరిగిన కాల్పుల్లో తుంగని రాజన్న అలియాస్ గోపన్న ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా ఆ సంఘటనలో ఒక పోలీస్ కూడా మరణించారు. నక్సల్‌బరి వెలుగులో భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసి జగిత్యాల జైత్రయాత్ర తర్వాత ఉవ్వేత్తున లేచిన ఉద్యమంలో చేరి పెద్దపల్లి ప్రాంతంలో కూలీనాలీ పనిచేసే పాలేరు జీతాల కోసం గ్రామ గ్రామాన పోరాడుతూ నాయ కత్వంలో వచ్చి పీపుల్స్ వారు ఏరియా దళ నాయకుడిగా పని చేస్తు న్నాడు. సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్ పల్లిలో తుంగాని రాజన్న దళం ఉన్నట్లు సమాచారం అందుకున్న అప్పటి ఎస్ఐ రామయ్య తో సహ జిల్లా పోలీసులు ప్రత్యేక బెటాలియన్ గ్రామంలోని గుడిసెను చుట్టుముట్టి ఎదురు కాల్పులకు దిగారు. వన్ ప్లస్‌టు దళం కావడంతో తక్కువ నష్టంతో ఎక్కువగా పోరాడి పోలీసులకు లొంగకుండా వీర



మరణం పొందడంతో ఆనాడు రేడియో ద్వారా ఈ వార్త రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంచలనం రేపింది. జరిగిన ఎన్‌కౌంటర్‌లో తుంగాని రాజన్న అలియాస్ గోపన్నసహచరుడు చంద్రయ్య ఆలియాస్ శ్రీనివాస్‌తో సహ కానిస్టేబుల్ మృతి చెందాడు. రాజన్న చదువు తక్కువ అయినా ప్రజల కోసం ఎన్నో పాటలు కైకట్టి పాడి ప్రజల మన్ననలు పొందారు. ప్రజలను జమ చేసి మీటింగ్‌లు ఏర్పాటు చేసి సమర్ధవంతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఆనాడు రైతు కూలీ సంఘాలు పెట్టి భూమి కోసం పోరాటం చేశారు. ఈ ప్రాంత ప్రజలు రాజన్న ను ఇప్పటికి యాది చేసుకుంటారు.

## ఇటుక బట్టీ కార్మికుల

# పిల్లలకు కార్పొరేట్ విద్య

**- పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



ఇటుక బట్టీల్లో పని చేసే వలస కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా ఆపరేషన్ ధ్రువ ప్రాజెక్ట్ పేరుతో ధృవ పాఠశాలలు ప్రారంభించినట్లు పెద్దపల్లి డిసిపి రూపేష్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట ఇటుక బట్టీల్లోధృవ పాఠశాలను పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్, పెద్దపల్లి ఎసిపి సారంగపాణి, సిఐ ప్రదీప్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వలస కార్మికులు పొట్ట కూటి కోసంస్వరాష్ట్రం వదిలి ఇటుక బట్టీలలో పని చేసేందుకు వచ్చారని, కార్మికులతోపాటు వారి పిల్లలు విద్యాభ్యాసం మాని బట్టీల్లో పని చేయడం సరికాదని అన్నారు. వారికి బంగారు భవిష్యత్ ఉండాలని యాజమానులతో మాట్లాడి కార్పొరేట్ స్థాయి విద్య అందించాలని ధృవ పాఠశాలలు ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో సిఐలు ఇంద్ర సేనారెడ్డి, అనిల్ కుమార్, ఎస్ఐలు రాజేష , శ్రీనివాస్, మౌనిక, బట్టీ యాజమానులు ప్రదీప్, వెంకన్న, శ్యాం తదితరులున్నారు.

# డిసెంబర్ 25లోపు మెరిట్ జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

జిల్లాలోని బస్తీ దవఖానాల్లో డాక్టర్లు, వైద్య సిబ్బంది భర్తీ కోసం జారీ చేసిన మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 25 వరకు తెలియజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలోని బస్తీ దావఖానాల్లో ఖాళీగా ఉన్న ఎంబిబిఎస్ డాక్టర్లు, బిఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగ ప్రకటనకు సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను డిసెంబర్ 18 నుంచి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలోని నోటీస్ బోర్డుపై ప్రదర్శించడం జరిగిందని, జాబితాలో అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించి 2022 డిసెంబర్ 25 సాయంత్రం 5గంటల లోపు పరిష్కరించుకోవాలని, తదుపరి ఎలాంటి సవరణలు చేయబడవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నైనీ బొగ్గు కొనుగోలుకు తొలి

# కస్టమర్‌తో ఒప్పందం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఏడాదికి 43లక్షల టన్నుల బొగ్గును కొనుగోలు చేసేందుకు పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కోల్‌మూవ్‌మెంట్ జె.అల్విన్ సమక్షంలో సింగరేణి జిఎం మార్కెటింగ్ కె.సూర్యనారాయణ, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ (ఇంధన శాఖ) తరుణ్ కుమార్‌లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎంలు ఎన్‌వి.రాజేశ్వర్ రావు, తాడబోయిన శ్రీనివాస్, సత్తు సంజయ్, ఎస్ఓఎం సురేందర్ రాజు, అడిషనల్ మెనేజర్ మహేందర్ రెడ్డి తదితరులున్నారు.

కోరుట్ల వార్త

# పేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

*మంథని - ప్రభాతవార్త*



రాష్ట్రంలోని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అండగా నిలుస్తుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం స్థానిక రాజగృహాలో పట్టణంలోని లైన్‌గడ్డకు చెందిన మాజర్‌బేగంకు ముఖ ్యమంత్రి సహాయనిది చెక్కు రూ.60వేలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఆనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చిక్తిత్స చేయించుకున్న తరువాతవారికి అండగా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కెసిఆర్ వారికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద తక్షణమే సహాయం అందించేవిధంగా ఏర్పాట్లు చేశాడని ఆయన అన్నారు. పేదలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన

# సౌకార్యలు అందించాలి

**- జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

**- జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*




ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే చిన్న చిన్న నిర్లక్ష్యాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రామగుండం ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మత్స్య శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, నీటి పారుదల శాఖకు సంబంధించిన అంశాలను క్లుప్తంగా సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సఫలీ కృతం అయ్యే విధంగా క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది పని చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో ఉన్న వైద్య శాఖలో నర్సులు, ఇతర వైద్య సిబ్బందికి రోగులతో వ్యవహరించే ప్రవర్తనపై కౌన్సెలింగ్ ఇప్పించాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సభ్యులు అడిగిన వివిధ ప్రశ్నలకు స్పందిస్తూ సమాధానాలు ఇచ్చారు. తదనంతరం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఓదెల జడ్పిటిసి ఘంటా రాములు మాట్లాడారు. ఈ సమావేశంలో డిసిఎంఎస్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఘనంగా అయ్యప్ప మెట్ల పూజ

*జగిత్యాల,ప్రభాతవార్త :*



స్థానిక కరీంనగర్ రోడ్‌లోని ఎల్‌జీ గార్డెన్ కళ్యాణ మంటపంలో మంగళవారం కొక్కుల రమేష్,శైలజ,కన్నే స్వామి,శివ,రాహుల్ ఆధ్వర్యంలో అయ్యప్ప మెట్ల పూజ వైబవోపేతంగా జరిగింది.250 అయ్యప్ప స్వాములు, ప్రముఖులు భజన పరులు అయ్యప్ప శరను గోశతో పరిసరాలు మారు మోగాయి. ఈ కార్యక్రమంలో గురు స్వాముల బండారి లక్ష్మినారాయణ, దశరథ రెడ్డి,జీయరు గురుస్వామి,కొక్కుల రమేష్, శివరాహుల్, శైలజ, లాస్యప్రియ, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా అద్యక్షునిగా నేవూరి ప్రేమ్‌సాగర్

*చొప్పదండి ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం (475) జిల్లా అధ్యక్షులుగా కరీంనగర్ సైన్స్ వింగ్ జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న నేవూరి ప్రేమ్‌సాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి గా రాజమహేందర్‌రెడ్డి, కోశాధికారిగా గంగాధర తిరుపతి ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నేవూరి ప్రేమ్‌సాగర్ చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 13 సంవత్సరాలు విద్యారంగానికి విశిష్ట సేవలను అందించారు. ఈ సందర్బంగా తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంబోజి శేఖర్ ,రాష్ట్ర నాయకులు ఆడెపు శ్రీనివాస్, ఎలిగేటి మల్లేశం, సామల లక్ష్మినర్సయ్య, జ్ఞాన సరసర్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, కుర్మచలం రత్నాకర్, పుల్యాల లక్ష్మారెడ్డి, తదితరులు అభినందించారు.

## డబుల్ బెడ్ రూమ్ పనులు పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలనీ కెసిఆర్‌నగర్ నూక పల్లిలో మంగళవారం 9 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ సంద ర్బంగా డబుల్ బెడ్‌రూమ్ పను లను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట కౌన్సిలర్ చాంద్‌పాషా,పాక్స్ చైర్మన్ సాగర్ రావు, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జీవనది ఫౌండేషన్ నైలు నది పురస్కారాలు

*కోరుట్ల, ప్రభాతవార్త*

జీవనది ఫౌండేషన్ శ్రీసద్గురు ఓల్టేజ్ హోం హైదరాబాద్ సంయుక్తంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశంలోని దుబాయిలో నైలు నది పురస్కారాను మంగళవారం పలువురు సామాజిక సేవకులు, కళాకారులు, గాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా దుబాయిలో ప్రముఖ వ్యాపారవేత్త, కోరుట్ల ప్రాంత వాసియైన తోట రామ్ అవార్డు, దుబాయిలో నివశిస్తున్న పలువురిని ఘనంగా సత ్కరించి, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సింగర్ మల్లేష్, న్యాయవాది అనురాధ, జీటి డబ్లూసీఏ అధ్యక్షుడు జువ్వాడి శ్రీనివాస్‌రావు, సంప్రదాయం కోర్ సభ్యులు ధర్మరాజు, శ్రీనివాస్, దినేష్, పూర్ణావాంతి, స్రవంతి, పలువురు పాల్గొన్నారు.

# క్యాలెండర్లు కళాశాల అభివృద్ధికి నిదర్శనాలు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ప్రతి ఏటా కళాశాల ఆధ్వర్యంలో రూపొందించే క్యాలెండర్లు ఆ కళాశాల అభివృద్ధికి నిదర్శనాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్‌కె.గ్రూప్ అండ్ ఎన్‌ఎస్‌వి ఇనిస్టి ట్యూట్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవిష్క రించారు.ఈ సందర్బంగా కళాశాలల యాజ మాన్యాలు విద్యపై చూపెడుతున్న నిజాయతీని వచ్చిన ఫలితాలను ప్రకటిస్తూ క్యాలెండర్లు రూపొందిస్తారన్నారు.ఇవి కొత్తగా చేరబోయే విద్యార్థులకు,తల్లిదండ్రులకు సూచికలుగా నిలుస్తాయన్నారు.ప్రతి ఏటా తమ కళా శాలల విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండాలనే కళాశాలల యాజ మాన్యాలు, భోదకులు చేసే కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్ర మంలో ఆర్‌కె, ఎన్ ఎస్‌వి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ యాద రామకృష్ణ,శ్రీఎన్‌ఎస్‌వి కళాశాల ప్రిన్సిపల్ పల్లెర్ల నరేష్, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామ టిఆర్‌ఎస్ నాయకులు గర్వందుల నగేష్‌గౌడ్ తండ్రి గర్వందుల గంగన్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం గ్రామానికి చెందిన గర్వందుల రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సర్పంచ్ జాన్,ఎంపిటిసి సునీతలక్ష్మణ్, ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి,నాయకులు చంద్రరెడ్డి, పురిపాటి రాజిరెడ్డి,జనార్ధన్,గర్వందుల గంగన్న,తిరుపతి గౌడ్,రాజేశ్, నర్సయ్య, తాజ్,రాజేశం,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## 108358 క్వింటాళ్ల దాన్యం కొనుగోలు చేశాం

### - సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి

*చొప్పదండి ప్రభాతవార్త:*



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో 2022 వానా కాలం సీజన్‌లో 108358 క్వింటాళ్ల దాన్యాన్ని కొనుగోలు చేసా మని సింగిల్ విండో అద్యక్షులు వెల్మ మల్లారెడ్డి, ముఖ్య కార్య నిర్వ హణాధి కారి కల్లెం తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ మేరకు మండలం లోని చొప్పదండి, భూపాల పట్నం, వెదురుగట్ట, చాకుంట, రుక్మా పూర్, కాట్నపల్లి, గుమ్లా పూర్, కొలిమికుంట, తదితర గ్రామాలలో సింగిల్ విండో ఆద్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి దాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. దాన్యం కొనుగోలు చేయడానికి సహకరించిన రైతులకు, సింగిల్ విండో పాలక వర్గానికి ప్రజా ప్రతినిధులకు అధికారులకు, రైస్‌మిల్లు యాజమాన్యానికి సంఘం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# మున్నూరుకాపుల హక్కుల సాధనకై చైతన్య యాత్ర

### మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



మున్నూరుకాపుల హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గ మున్నూరు కాపుల హక్కుల కోసం చైతన్య యాత్ర మంగళవారం భాగ్యరాజ్‌హాల్ నుండి బైక్ ర్యాలీ ప్రారంభించి జగిత్యాల పట్టణ ప్రధాన కూడలి గుండా ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్క రించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు 70 శాతం మంది ఇప్పటికీ పేదరికంలో మగ్గుతున్నారని వ్యవసాయ రంగాన్నే నమ్ముకొని జీవిస్తున్నారన్నారు.రాష్ట్రంలో 24 శాతం జనాభా ఉన్న ఏకైక కులం మున్నూరుకాపు కులం అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో దామాషా పద్ధతిలో మనకు పలు రాజకీయ పార్టీలు ఎన్నికలలో సీట్లు కేటాయించడం లేదన్నారు. రాష్ట్రంలోని బీసి వర్గాలకు అన్ని రకాల కార్పొరేషన్లు ద్వారా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం సహాయం చేస్తున్న మున్నూరుకాపు కార్పొరేషన్‌కు ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వము ఎలాంటి ఆర్థిక సాయం చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజక వర్గాలలో చైతన్య యాత్ర నిర్వహిస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఒకే కులం ఒకే సంఘం అనే నినాదంతో 33 జిల్లాలో అన్ని రకాల కమిటీలు వేయడం జరిగిందని తెలిపారు. చైతన్య యాత్ర ద్వారా కుల బాంధవులలో మరింత చైతన్యం తీసుకువచ్చేందుకు చైతన్య యాత్రను చేపడుతున్నామన్నారు.రాష్ట్రంలోని 40 లక్షల కులభాందవులను ఏకం చేసేం దుకే చైతన్య యాత్ర కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశామని, మున్నూరు కాపు కార్పొరేషన్‌కు నిధులు సమకూర్చాలని,డిమాండ్లో చైతన్య యాత్ర చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాదినేని రాజేంధర్,బండారి రాజ్‌కుమార్,దీటి అంజయ్య పటేల్ కౌన్సిలర్స్ తోట మల్లికార్జున్, పిట్ట ధర్మరాజు,చుక్క నవీన్,కొలగాని సత్తన్న, కూతురి శేఖర్,తీగల శ్రీనివాస్, రంగు గోపాల్, వంగల రమేష్, మునిసిపట్ల లక్ష్మి నారా యణ,గోపి రాజిరెడ్డి, పడాల తిరుపతి, గురునాథం మల్లారెడ్డి, అన్ని గ్రామాల అధ్యక్షులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ మండల ఆర్ఎంపి,పిఎంపి అధ్యక్షుడిగా ప్రసాద్

*సారంగాపూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల ఆర్ఎంపి,పిఎంపి అధ్యక్షుడిగా ఎండబెట్ల ప్రసాద్‌ను ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. ఉపా ధ్యాక్షునిగా రాజు,ప్రధాన కార్యదర్శిగ బుక్య సంతోష్,కోశాధికారిగా రమేష్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సొలోమోన్, జగన్,అజయ్, సత్తయ్య, నాగరాజు,శ్రీనివాస్,విక్రం,శేఖర్,సురేష్,మల్లేష్,పూర్ణచందర్,అంజి,కర్ణాకర్, శ్రీధర్,సుమన్,మధు,తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# రైతుల అరిగోస పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- కాంగ్రెస్‌తోనే రైతాంగానికి న్యాయం - 2వ రోజు గడపగడపకు కాంగ్రెస్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను అరిగోస పెడుతున్నాయని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్‌ను గ్రామాల్లోని రైతులకు వివరించేందుకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గం అంతర్గాం మండలంలోని పలు గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని 2వ రోజు మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలను చేపడుతూ అనేక రకాలుగా రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతాంగానికి కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని అన్నారు. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కొందరు జీర్ణించుకోలేక అడ్డు పడుతున్నారని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు రైతాంగం పార్టీకి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.నర్సింహ రెడ్డి, సిద్ధంశెట్టి రాజమౌళి, ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, వడ్డెపల్లి దాస్, గడ్డం క్రిష్ణ, టైసన్ శ్రీనివాస్, కచకాయల సదానందం, దేవి భూమయ్య, తిప్పారపు శ్రీనివాస్, సింహాచలం, వాజిద్ ఖాన్, బర్ల మనోహర్, సాగర్, గుండేటి శ్రీనివాస్, ఎట్టం క్రిష్ణ, జగన్మోహన్, అల్లావుద్దీన్, ఆంజనేయులు తదితరులున్నారు.

## సాయిబాబా ఆలయ నిర్మాణానికి విరాళం

*చొప్పదండి ప్రభాతవార్త:*



చొప్పదండి పట్టణంలో నిర్మిస్తున్న సాయిబాబా ఆలయ నిర్మాణానికి చొప్పదండికి చెందిన గుర్రం మహేందర్ రెడ్డి శైలజ దంపతులు విరాళాన్ని అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటి చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51116 రూపాయలను అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు దండే లింగన్న, దూస రాము, గుర్రం ఇంద్రసేనారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, గుర్రం చంద్రారెడ్డి, తాటికొండ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీకి ఎంపికైన యువకునికి ఘన సన్మానం

*చొప్పదండి ప్రభాతవార్త:*



చొప్పదండి పట్టణానికి చెందిన స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మాచర్ల వంశీ ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొని అర్హత సాదించినందుకు ఆయనను ఘనంగా స్పోర్ట్స్ క్లబ్ ఆద్వర్యంలో సన్మానించారు. నేటి యువత క్రీడారంగంలో రాణించాలని అన్నారు. దేశ రక్షణకు యువత అవసరం ఎంతగానో ఉందని నేటి యువతి యువకులు దేశ రక్షణలో బాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు చీకట్ల కుమార్, మల్లేష్, సాయి, మహేష్, కళ్యాణ్, చోటు, శ్రావణ్, మధు, అబి, అరవింద్, సందీప్, అజయ్, శేఖర్, అఖిల్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మిస్టర్ కేటిఆర్ నోరు అదుపులో పెట్టుకో

**-బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

*వేములవాడ, ప్రభాతవార్త :*




మంత్రి కేటిఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బండి సంజయ్‌పై కేటిఆర్ చేసిన వ్యాఖ్యలపై స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఓడిపోతామనే భయంతో మంత్రి కేటిఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవానికి భంగం కలిగిస్తున్నారన్నారు. బండి సంజయ్ మాట్లాడే భాషకు, మంత్రి కేటిఆర్ మాట్లాడిన మాటలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. అంతకన్నా ఘోరమైన భాష బిజెపి నాయకులు మాట్లాడగలుగుతారని, బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎంటో ప్రజలందరికీ తెలుసన్నారు. మంత్రి కేటిఆర్ వస్తున్నాడంటేనే ముందస్తు అరెస్టులతో ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేస్తారని, పోలీసు బలగాలు లేకుండా రాజన్న సిరిసిల్ల జిల్లాలో తిరిగే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి సత్తా ఎంటో చూపిస్తామన్నారు. మరోసారి ఇలాంటి అవాకులు చెవాకులకు పాల్పడితే ఊరుకునేది లేదన్నారు.

## భారాస నాయకులు సమస్యలు తీర్చి ఓటు అడగాలి

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*



భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు వీర్నపల్లి మండలంలో చేసి అభివృద్ధి శూన్య మని మండల ఎన్నికల ఇన్‌ఛార్జి రితీష్‌రాథోడ్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో మంగళవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. గిరిజన బంధుతో ఒక్క కుటుంబానికి మేలు జరగలేదన్నారు. మండలంలో పర్యటిస్తే మంత్రి కేటీఆర్ అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. సెస్ పరిధిలో సమస్యలు పరిష్కరించడంతో అధికార పార్టీ నాయకులు విఫలమయ్యారని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థి మాలోతు లక్‌పతిని మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా మండలాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి తిరుపతినాయక్, అభ్యర్థి లక్‌పతి, జిల్లా నాయకులు నాగరాజు, పీర్యా, అబ్బనవేణి తిరుపతి, రమేష్, బండారి మహేష్, నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ భవనానికి భూమి పూజ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



యైటింక్లయిన్‌కాలనీలో రెడ్డి సంక్షేమ భవనానికి ఎమ్మెల్యే చందర్ మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యర్థులకు ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. భవన నిర్వానం కోసం రూ.10లక్షలు కేటాయించడం జరిగిందని చెప్పారు. త్వరిగతిన భవన నిర్మాణం పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు బాదె అంజలి, సాగంటి శంకర్, దాతు శ్రీనివాస్, నాయకులు మేడి సదానందం, తాళ్ల రాజయ్య, గౌస్ పాషా, స్టాలిన్ గౌడ్, విజయ, సంధ్యారెడ్డితోపాటు రెడ్డి సంక్షేమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్డి సంఘం నాయకులు సన్మానించారు.

## ప్రేమ పెళ్లి చేసుకున్న యువకుడు

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున కట్కూరి జాన్(27) అనే యువకుడు ఇదే గ్రామానికి చ ఎందిన గోలి శాలిని అనే యువతిని సినీ ఫక్కీలో కిడ్నాప్ చేశాడు. యువతి హనుమాన్ ఆలయం లో పూజలు చేసేందుకు రాగా కాపు కాసి కిడ్నాప్ చేసినట్లు చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా కిడ్నాప్‌ను గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. గతంలో కూడా జాన్ యువతిని కిడ్నాప్ చేసి పెళ్లి చేసుకోగా మైనర్ కావడంతో ఫోక్సో కేసు నమోదు అయింది. యువతి కిడ్నాప్ అయిన వార్త రాష్ట్ర వ్యాప్తంగా దావానంలో వ్యాపించడంతో మంత్రి కేటిఆర్ సీరియస్‌గా స్పంది ంచారు. కిడ్నాప్ నిందితుల్ని సాయంత్రంలోపు పట్టుకోవాలని ఎస్పీని ఆదేశించారు. ఉదయం కిడ్నాప్ అయిన యువతిని సాయంత్రం వివాహం చేసుకున్నాడు. ఆలయంలో పెళ్లి చేసుకుని ఫోటోలను విడుదల చేయడంతో కిడ్నాప్ కథ సుఖాంతమైంది.

## టిబిజికెఎస్ జిఎం, ఫిట్ కమిటీ నూతన సభ్యులను ప్రకటించిన అధ్యక్షులు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*








సింగరేణి ఆర్జీ 1 రీజియన్ లెవల్‌లో కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్చించే టిబిజికెఎస్ గుర్తింపు సంఘం జిఎం కమిటీ సభ్యులను నూతనంగా సీనియర్ నాయకులు వడ్డెపల్లి శంకర్, మంద రమేష్, జనగామ శ్రీనివాస్‌లతోపాటు ఫిట్ సెక్రటరీలుగా సుంకరి నారాయణ, నేరెళ్ల సదయ్య, చిలకలపల్లి శ్రీనివాస్, మధుగిరి మల్లేష్, పెండ్లి గట్టయ్యలను ప్రకటించారు. అలాగే బ్రాంచి కార్యదర్శిగా ఎం.రాజేశం, సిఇఆర్ క్లబ్ కార్యదర్శిగా జాన్ కెన్నడీలను మంగళవారం యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా పదవులు ప్రకటించినందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిబిజికెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను ఆత్మీయంగా సన్మానించిన రాజన్న ఆలయ ఉద్యోగులు

*వేములవాడ, ప్రభాతవార్త :*



రాజన్న ఆలయ ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉద్యోగులకు అండగా ఉన్న ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు ఆలయ ఉద్యోగుల సంఘం తరపున ఉప్పుగడ్డలోని యూనియన్ ఆఫీసులో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం సంకెపల్లి హరికిషన్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఆలయ ఉద్యోగుల తరపున గౌరవ అధ్యక్షుడు సిరిగిరి శ్రీరాములు ఆలయ ఉద్యోగులకు సంబంధించి ప్రమోషన్స్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పిఆర్‌సి అమలు పెండింగ్‌లో ఉన్నదని మరియు ఇతర సమస్యల గురించి తెలుపగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ తిరుపతిరావు, నక్క తిరుపతి, ఎడ్ల శివ, గుమ్మి పవన్, గోలి శ్రీనివాస్, డి.శేఖర్, శ్యామ్, సంకెపల్లి పవన్, తమ్మలి వెంకన్న, రాజశేఖర్, నటరాజు, తమ్మలి భీమన్న, చంద్రగిరి శరత్, గొప్పన్నగారి చందు, ఆంజనేయశర్మ, వరి నరసయ్య, అరుణ్, ఎల్.రాజేందర్‌తో పాటు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సెస్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

సెస్ వినియోగదారుల సమస్యలను పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బివైనగర్, వెంకంపేట, వార్డులలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దిడ్డి రమాదేవి ప్రచారం నిర్వహించారు. మూడవ రోజు ప్రచారం జోరు సాగించారు. వినియోగదారులకు ప్రభుత్వం మేరుగైన నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు. వస్త్ర పరిశ్రమకు రాయితితో విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సి పల్ చైర్‌పర్సన్ గుడ్ల మంజుల, నాయకులు పాల్గొన్నారు.



-వార్డులో ప్రచారం చేస్తున్న టిఎస్‌పిటిడిసి చైర్మన్ తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ అందించడం జరుగుతుందిని టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్ అన్నారు. సెస్ టౌన్ 2 అభ్యర్థి దార్నం లక్ష్మి నారయణ గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ వినియెగ దారులకు నాణ్యమైన సేవలు అందించడం జరిగింద న్నారు. విద్యుత్ సమస్యలకు పరిష్కరం కృషి చేసే నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తర్, శ్రీనివాస్, అడ్డగట్ల మురళి, నాయ కులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో షీ-టీమ్ అవగాహన

## హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్,సఖీ కేంద్రం, చైల్డ్ లేబర్ యాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

సమాజంలో శాంతి భద్రతలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, అభివృద్ధికి బాటలు వేస్తాయని, తద్వారా ప్రతి ఒక్కరూ ఆటంకం లేని జీవితాన్ని సముచితంగా కొనసాగింపచేసి సమాజ అభివృద్ధికి దోహదపడతారని జగిత్యాల టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ బి.సంజీవ్, జగిత్యాల పురాణిపేట్‌లో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన షీ-టీమ్ అవగా హన, హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్, సఖీ కేంద్రం, చైల్డ్ లేబర్ యాక్ట్ తదితర అంశాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న పరిణామాలను విద్యార్థులకు దృశ్యా మాలికల ద్వారా కళా బృందాల పాటల ద్వారా వివరిస్తూ పలు చట్టాల గురించి వాటి లోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు తెలిపారు. పలు గణాంకాల ద్వారా భారతదేశంలో మహిళలకు సమగ్ర భద్రత కరువు అయిందన్నారు. అన్ని రకాలుగా ఆసరా ఉండాలని ఇటీవల జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రజూడ్ గారి నేతృత్యంలో పలు మహిళ సాధికరత సమన్వయ కమిటీలను సత్వర పరిష్కారం కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని సఖీ నిర్వహణ కేంద్రం అధికారి లావణ్య గుర్తు చేశారు. సమాజంలో బాల బాలికలకు వివిధ రంగాలలో పనివారిగా ఉపయోగించడం అత్యంత దురదృష్టం అని బాల బాలికలకు సమగ్ర విద్య అందించడం కోసం చైల్డ్ లేబర్ యాక్ట్ చట్టాన్ని రూపొందించారని ఎవరైనా బాల బాలికలను వివిధ రంగాలలో పనివారుగా పెట్టిన్నట్లయితే అత్యంత కఠినమైన శిక్షకు గురి అవుతారని చైల్డ్ లేబర్ యాక్ట్ అధికారి రజిత తెలిపారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేంధర్ రెడ్డి విద్యార్థుల రక్షణకు అమలు



చేస్తున్న విధి విధానాలు ఆదర్శనీయమైనవని తెలిపారు. విద్యార్థులు పోలీస్ వారు చట్టాల పట్ల విస్తృతంగా అవగాహన పెంపొందించుకుని ఆత్మ రక్షణతో పాటు సమాజ రక్షణకు బాటలు వేయాలని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థిని సంబంధిత అదికారులకు సమాచారాన్ని వెంటనే చేరవేసి పరిష్కారాన్ని చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల సబ్ ఇన్స్పెక్టర్ సంజీవ్, జగిత్యాల షీటీం ఏఎస్ఐ ఆలీ బేగ్, జగిత్యాల సఖీ కేంద్ర లీగల్ అడ్వైసర్ లావణ్య, మానవ అక్రమ రవాణా యూనిట్స్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కేసీఆర్ సేవాదళం జిల్లా యూత్ అధ్యక్షునిగా బొద్దుల సాయినాథ్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**



కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బొద్దుల సాయినాథ్ ను జిల్లా అధ్యక్షుడు దండె వెంకన్న పటేల్ నియమించారు. ఈ సందర్భంగా నియామకమైన సాయినాథ్ మాట్లా డుతూ పెద్దపల్లి జిల్లాలో కేసీఆర్ సేవాదళం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ జిల్లాలోని అన్ని మండల నియోజకవర్గ గ్రామాలలో తిరుగుతూ సేవాదళం కమిటీలను సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకొరకు అనేక సంక్షేమ పథకాలు స్థాపించి బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం శ్రమిస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నాడని అన్నారు. కేసీఆర్ సేవాదళం పేరిట సేవా కార్యక్రమాలు చేయడం గర్వముగా ఉందని నన్ను గుర్తించి జిల్లా బాధ్యతలు అప్పజెప్పినందుకు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌కు, జిల్లా అధ్యక్షుడు దండె వెంకన్నపటేల్, ప్రధాన కార్యదర్శి చత్తాల్లా కాంతయ్యకు, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన బొద్దుల సాయినాథ్‌ను సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## కార్పొరేటర్‌ను పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ బొంతల రాజేష



ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యారు. మంగళవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నాయకులు పర్లపల్లి రవి, నూతి తిరుపతి, జెవి రాజు, చెలుకలపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## బీఎస్పీ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్‌పీ

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు కాంపల్లి బాబు తండ్రి కాంపల్లి రాజయ్య సోమవారం గుండెపోటుతో మృతిచెందడంతో అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం నర్సాపూర్లో రాజయ్య మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంపల్లి బాబును ఓదార్చుతూ అధైర్యపడవద్దని బీఎస్పీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మృతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష, జిల్లా అధ్యక్షుడు గొట్టె రాజు ఇన్చార్జిలు శేఖర్, బాల కళ్యాణ్ పంజా, అడ్వైజర్ వర్కొల్ల మల్లేశం, మండల బాధ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు రాజయ్య మృతి పట్ల సంతాపం తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు.

## సిఇఆర్ క్లబ్‌లో మహిళలకు దీపాలంకరణతో కూడిన ముగ్గుల పోటీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సింగరేణి ఆవిర్భావ దినోత్వసాన్ని పురస్కరించుకొని స్థానిక సిఇఆర్ క్లబ్‌లో మహిళలకు దీపాలంకరణతో కూడిన ముగ్గుల పోటీలను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సేవా అధ్యక్షులు పద్మ నారాయణ హాజరై పోటీలను ప్రారంభించి, ముగ్గులను పరిశీలించారు. నేడు స్థానిక జిఎం కాలనీ గ్రౌండ్‌లో మహిళలకు, యువతులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో ఈ నెల 23న పిండి వంటలు, తెలంగాణ రుచులకు సంబంధించిఫుడ్ కోర్ట్నును ఎక్కువ శాతం పెట్టాలని, పలు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అలాగే క్వార్టర్స్‌లో నివసించే వారికి గృహలంకరణలో పర్యావరణ పచ్చదంనతో శోబిల్లు గృహ శోభ పోటీలు చేపట్టారు. కార్యక్రమంలో పర్సనల్ డిజిఎం లక్ష్మినారాయణ, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఫారెస్ట్ మెనేజర్ అభిలాష , సీనియర్ పర్సనల్ అధికారి బంగార సారంగపాణి, శ్రావణ్ తదితరులున్నారు.

## ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ పోటీలకు వాగేశ్వరి విద్యార్థి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



స్థానిక వాగేశ్వరీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సివిల్ విభాగం చివరి సంవత్సరం చదువుతున్న బొబ్బిలి, అభిషేక్ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ పోటీలకు ఎంపిక య్యాడని కళాశాల జనరల్ సెక్రటరీ జి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించి జెఎన్‌టియుహెచ్ ఎంపిక పోటీల్లో అభిషేక్ ప్రతిభ కనబర్చి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడని పేర్కొన్నారు. ఈనెల 23 నుంచి 28 వరకు పంజాబ్‌లోని గరుకాశి యూనివర్సిటీలో జరిగే పోటీల్లో అభిషేక్ పాల్గొంటాడని తెలిపారు. కళాశాల సెక్రటరీతో పాటు జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు ప్రకాష్ రెడ్డి, వినోద్, ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు దామోదర్, శ్రీనివాస్, సివిల్ ఇంజనీరింగ్ విభాగధిపతి రాజేష్ తదితరులు అభిషేక్‌ను అభినందించారు.

## విద్యార్థినులను అభినందించిన ప్రధానోపాధ్యాయుడు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

మంచిర్యాల జిల్లాలో ఈనెల 17,18,19తేదీలలో 3రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని జి అంజలి పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం కి సౌమ్య పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం ఎం రక్షిత 9వ తరగతి ఇంగ్లీష్ మిడీయం కబడ్డీ ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు జీవన్‌రెడ్డి అభినందించారు. గెలుపుకు కృషిచేసిన పీఈటి శ్రీహరి కృష్ణ జిల్లా స్థాయి మ్యాచ్ టాలెంట్ టెస్టుల్లో ప్రతిభ కనబరిచిన పెనుగుల అఖిల పదవ తరగతి తెలుగు మీడియంలను అభినందించారు.

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## - మల్లెపల్లి కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ధర్నా

మంథని - ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకవచ్చిన 24గంటల్లో కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 20రోజులైన కొనుగోలు చేయటం లేదని తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మల్లెపల్లి గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. మంథని నుండి గోధావరిఖనికి వెళ్లే ప్రధాన రహాదారిపైన రైతులు చేపట్టిన ధర్నాకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి దాదాపు 20రోజులు గడుస్తున్నను తమ ధాన్యాన్ని మాయిచ్చర్ పేరుతో కొనుగోలు చేయటం లేదని వారు పేర్కొన్నారు. మంచుతో ధాన్యం తడిసిపోవటంతో పాటు అడవిపందుల బెడద మూలంగా ధాన్యం పాడయిపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేయాలని వారు డిమాండ్ చేశారు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఉంటే దానిపైన కప్పే టార్పలిన్లకు డబ్బులు చెల్లించే పరిస్థితి లేదన్నారు. మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ మాట్లాడుతూ మంథని సింగిల్‌విండో సొసైటీ ద్వార ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని కొనుగోల్లు చేయటంలో ఆలస్యం అవుతందని తమ నాయకుడు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు దృష్టికి రైతులు తీసుకవచ్చారని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాము రైతులు చేపట్టు తున్న ఆందోళకు మద్దతు తెలుపు తున్నామని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఉంచుకోవటంతో రైతులకు అనేక ఇబ్బందులు ఎదుర వుతు న్నాయని ఆయన అన్నారు. మండలం లోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని మాయిచ్చర్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయటం సరికాదన్నారు. వెంటనే ధాన్యం కొనుగోల్లు చేయని పక్షంలోకాంగ్రెస్ పారీ ్ట ఆధ్వరయంలో ఆందోళనలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. కాగా రైతులు కాంగ్రెస్ నాయకులు ధర్నా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసు, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకుని త్వరిత గతిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామి ఇవ్వటంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్లు పెంద్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు ముస్కుల సురేందర్‌రెడ్డి, ఎరుకల మధు, తోకల మల్లేశ్, మద్దెల రాజయ్య, గువ్వల ప్రశాంత్,తో పాటు రైతులు తాళ్లపల్లి సరస్వతి,ఎరుకల మోహన్, సత్యం, శ్రీనివాస్, ప్రణీత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికలకు బ్రేకులు వేస్తున్న వార్షిక లక్ష్యం

## సింగరేణి ఎన్నికలకు బ్రేకులు వేస్తున్న వార్షిక లక్ష్యం

### - అధికార వర్గాలలో ప్రొడక్షన్ ఫీవర్ ?
### - కార్మిక నాయకుల్లో ఎన్నికల టెన్షన్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు అధికారులు నడుం కట్టారు. ఈ వార్షిక సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగుస్తుంది. ఇంకా వంద రోజులు మిగిలినవి. ఇక నుంచి ప్రతి రోజుకు 2.30లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తే యాజమాన్యం నిర్దేశించిన 700 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తుంది. ఇందుకోసం అధికారులు ఉత్పత్తి మాట తప్ప వేరే మాట్లాడటం లేదు. ఇందులో కూడా వంద రోజులలో కొన్ని ప్లేడేలు, పేడ్ హాలీడేలు ఉన్నాయి. ఆ రోజులలో కూడా ఉత్పత్తి జరిగిన కొంత శాతం భూగర్భ గనుల వల్ల ఉత్పత్తి తగ్గిపోయే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ప్రతి రోజు రెండు లక్షల పది హేను వేల టన్నుల ఉత్పత్తి మాత్రమే వస్తూ ప్రతి రోజు 15వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే సాధిస్తుంది. అంటే వంద రోజులలో రోజుకు 15వేలు వంద రోజులలో 15లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి నష్టం వాటిల్లే అవకాశం ఉంది. అంటే ఇది ప్రతి రోజూ 2.30లక్షల టన్నులు వస్తే కూడా మరో 15లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అదనంగా సాపుట్టస్తం ఉంటుంది. ఈ 15 తక్కువ నుంచి మరింత సంవత్సరం ముందుకు వస్తుంటే ఉత్పత్తి టెన్షన్ మరింత పెరిగే అవకాశం ఉంది. అంటే ఈ వార్షిక ఉత్పత్తి సాధన అధికారులకు పెద్ద భగీరథ యత్నం చేయాల్సి ఉంటుందని పలువురు భావిస్తు న్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు ఓపెన్‌కాస్ట్ గనులలో ఓబి కూడా తొలగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం బొగ్గు ఎలా ప్రతి రోజూ 2.30లక్షల టన్నుల బొగ్గు ఎలా లక్ష్యంగా ఉందో ఓబిలలో కూడా 16లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని తీస్తేనే లక్ష్య సాధన సాధ్యం అవుతుంది. అంటే ఈ వార్షిక ఉత్పత్తి లక్ష్య సాధన అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. ఇక ఈ సమయంలో కార్మిక ఎన్నికల మాట అంటే అధికారులు మరింత చికాకు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకే సింగరేణి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు మరింత వాయిదా పడే అవకాశాలు కనిపిస్తు న్నాయి. కొన్ని కార్మిక సంఘాలు ఈ ఎన్నికల విషయంలో సీనియర్‌గా కూడా ఉన్నారు. ఈ పరిణామాలన్నింటిని గమనించి వారందరూ ఎన్నికలు ఇప్పట్లోల కావనే నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం కూడా మొదలైంది. అందుకే ఈ సంవత్సరం ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి సింగరేణి అధికార వర్గం సన్నాహాలు చేస్తున్నారు.

## గుర్తింపు ఎన్నికలు ఎప్పుడొచ్చిన

# టిబిజికెఎస్ సిద్ధం

### - కేంద్రం ప్రైవేటీకరణ కుట్రలను తిప్పికొడుతాం
### - యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు ఎప్పుడొచ్చిన టిబిజికెఎస్ ఎదురొ ్కనేందుకు సిద్ధంగా ఉందని ఆ యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ దాసరి నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ హాజరై మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా టిబిజికెఎస్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక హక్కులను సాధించిందని అన్నారు. కోల్ ఇండియాలో సైతం లేని అనేక హక్కులను సింగరేణి కార్మికులకు టిబిజికెఎస్ అమలు చేయించిందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడువచ్చిన టిబిజికెఎస్‌దే గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూనె కొమురయ్య, దేవ వెంకటేశం, వడ్డెపల్లి శంకర్, ఎల్.వెంకటేష్, యాదవ రెడ్డి, కుశనపల్లి శంకర్, పుట్ట రమేష్, మండల రమేష్, దొరగండ్ల మల్లయ్య, గుండు శ్రావణ్, నారాయణ, రొడ్డ సంపత్, వెంకటేష్, తిరుపతి, సాయి, మధుబాబు, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ తదితరులున్నారు.

## బీఆర్ఎస్ పాలనలో సర్పంచుల బాధలు వర్ణనాతీతం

### - దేశాయిపల్లె సర్పంచ్ బాలమల్లు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిన్నటి రోజున బిజెపి పార్టీలో చేరిన దేశాయిపల్లె సర్పంచ్ నకీర్తి బాలమల్లు ఆవేదనతో మాట్లాడారు. ఒగ్గు కథలు చెబుతూ గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. చేసిన పనులకు బిల్లులివ్వరు అని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో సర్పంచుల బాధలు వర్ణనాతీతం అని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో అవమానాలు, అవహేళనలు తప్ప ఆదరించే వారే లేరన్నారు. బీఆర్ఎస్ పార్టీలో విలువలు ఉండవని స్పష్టం చేశారు. విలువలేని పార్టీలో ఉండడం కన్నా బయటకు రావడం మేలని బయటకొచ్చిన అని తెలిపారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు వచ్చినయ్ తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క పైసా రాలేదని పేర్కొన్నారు. బీజేపీ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. భాజాపా బలపరిచిన సెస్ డైరెక్టర్లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సమావేశంలో మండల ఎన్నికల ఇంచార్జిలు విజయపాల్‌రెడ్డి, సమ్మిరెడ్డి, భాస్కరచారి, సెస్ డైరెక్టర్ అభ్యర్థి శ్రీధర్‌రావు, నాయకులు సురువు వెంకట్, రాగుల రాజిరెడ్డి, కోల ఆంజనేయులు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సెస్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ

### - కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరిన పొన్నం ప్రభాకర్

వేములవాడ, ప్రభాతవార్త :



సెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిల్లి కనకయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఓటర్లను కోరారు. మంగళవారం వేములవాడ అర్బన్ మండలం గుర్రంవానిపల్లి, చంద్రగిరి గ్రామాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌తో కలిసి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## బ్రష్ గుర్తుపై ఓటువేసి భారీ

# మెజారిటీతో గెలిపించాలి

### - సెస్ డైరెక్టర్ అభ్యర్థి శ్రీధర్‌రావు
### - పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని రాళ్లపేట, గండిలచ్చపేట, కస్బేకట్కూర్ గ్రామాలలో బిజెపి పార్టీ బలపరిచిన సెస్ డైరెక్టర్ అభ్యర్థి వెన్నమనేని శ్రీధర్‌రావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రష్ గుర్తుపై ఓటువేసి సెస్ డైరెక్టర్గఆ ఆశీర్వదించాలని సెస్ వినియోగదారులను కోరారు. భాజాపాను ప్రజలు ఆదరించాలని వేడుకున్నారు. సెస్ డైరెక్టర్‌గా గెలిపిస్తే అవినీతి లేకుండా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జిలు సమ్మిరెడ్డి, భాస్కరచారి, మండల బిజెపి నాయకులు సురువు వెంకట్, రాగుల రాజిరెడ్డి, సంధవేణి రాజు యాదవ్, కోల ఆంజనేయులు, సిరిసిల్ల వంశీ, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ ఆలయం బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. అమ్మవారికి నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్దిపోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లుసాక పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

# సింగరేణి కార్మికుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి ఏస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళ వారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 17, 19వ డివిజన్లలో మంచినీటి శుద్ధి కేంద్రాలకు ఎమ్మెల్యే చందర్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కార్మిక పక్షపాతని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం, అందుకు అవసర మైన కార్యచరణను సింగరేణి సిఅండ్ ఎండి ద్వారా రూపొందిస్తున్నారని అన్నారు. కార్మికుల తాగునీటి సమస్యను పరిష్కరించడం కోసం ఈ మంచి నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు



చేయడం జరుగుతుందని అన్నారు.

**సింగరేణి విశ్రాంత కార్మికుల నూతన భవనంను ప్రారంభించిన ఎమ్మెల్యే...**

యైటింక్లయిన్‌కాలనీలో సింగరేణి విశ్రాంత కార్మికుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన భవనాన్ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విశ్రాంత కార్మికులకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని, భవనానికి కావాల్సిన సౌకర్యాల కల్పనకు తగిన కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ బి.సుమన్ రావు, జిఎం ఎ.మనోహర్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు తాళ్ల అమృతమ్మ రాజయ్య, బదావత్ శంకర్ నాయక్, సాగంటి శంకర్, దాతు శ్రీనివాస్, నాయకులు అయిలి శ్రీనివాస్, పర్లపల్లి రవి, జెవి రాజు, నూతి తిరుపతి, మేడి సదానందం, పాశం శ్రీనివాస్ యాదవ్, ముస్కుల అనిల్ రెడ్డి, హరిహర నాయక్, పొయిల సంపత్, ప్రశాంత్ గౌడ్, సంధ్యారెడ్డి, చెలుకలపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర....



తెలంగాణ రాష్ట్రం సాధించాక సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలంలో ఆరు మండలాల క్రిష్టయన్‌లకు క్రిష్టియన్ పండుగ పురుస్కరించుకొని కానుకలను మంగళవారం అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణా ప్రభుత్వం పండుగలను అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. సర్వమతాల సారంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. అన్ని వర్గాలకు తమ పిల్లలు చదువుకునే విధంగా గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఆరు మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సారది సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రబాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు చొప్పదండి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తూ అభివృద్ధి సారథిగా నిలుస్తున్నారని పలువురు టిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేగా గెలిచినాలుగు సంవత్సరాలు పూర్తి అయినందున పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే స్థానికంగా ఉంటూ నియోజక వర్గాన్ని అభివృద్ధి చెస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భక్తు విజయ్‌కుమార్, కడారి వెంకటేష్, జాడి చంద్రయ్య, దీకొండ కుమరస్వామి, బండారి సంపత్, రాజశేఖర్, బండారి శివశంకర్ తదితరులు పాల్గోన్నారు.

## కబడ్డీ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

సౌత్‌జోన్ అంతరవర్సిటీ కబడ్డీ పోటీలకు కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాలకు చెందిన విద్యార్థిని, మంజుభార్గవి ఎంపికైనట్లు విద్యా సంస్థల కరెస్పాండెంట్ వి.రవీ ందర్ రెడ్డి ఒక ప్రకటనలో మంగళ వారం పేర్కొన్నారు. శాత వాహన విశ్వవిద్యాలయం తరుపున ఈ నెల 21 నుండి 23 వరకు తమిళ నాడులోని అమెట్ యూనివర్సిటీలో జరగబోయే అంతరవర్సిటీ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఆయన ప్రకటించారు. మహిళా విద్యార్థినులు క్రీడల్లో పాల్గొనడం వల్ల వారి ఆత్మస్థైర్యం సిద్ధిస్తుందని తెలిపారు. అల్ఫోర్స్ మహిళా కళాశాల విద్యార్థినులు శాతవాహన యూనివర్సిటి తరపున క్రీడా కార్యక్రమాలలో పాల్గొనడం కళాశాలకే గర్వకారణం అని కొనియాడారు. కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినిని ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.



## పిజి కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల కరీంనగర్‌లో 2022-2023 విద్యా సంవత్సరంకు సంబంధించిన,పిజి కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లను ఈ నెల 23న కళాశాలలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. సిపిజిఈటిలో ఉత్తీర్ణులైన లేదా డిగ్రీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్‌లో పాల్గొనవచ్చని తెలిపారు.

## రామగుండం ప్రజలు సుఖ శాంతులతో జీవించాలి

### - అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలోని ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో జీవించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేడుకున్నారు. గోదావరిఖని ఫైవ్ ఇంక్లయిన్ సమీపంలోని రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారికి, యైటింక్లయిన్‌కాలనీలోని ఎల్లమ్మ తల్లికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం ప్రజలు చల్లంగా ఉండేలా దీవించాలని, రామగుండం ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని తనకు ప్రసాదించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట నగర మేర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ సాగంటి శంకర్, తోడేటి శంకర్ గౌడ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల్లో నీరు నిల్వకుండా డ్రైనేజీలు నిర్మించాలి

### మేయర్ సునీల్ రావు

కరీంనగర్,ప్రభాతవార్త:



రోడ్లపై, ఖాళీ స్థలాల్లో మురుగు నీరు నిల్వకుండా డ్రైనేజీలు నిర్మించాలని నగర మేయర్ సునీల్ రావు, అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని 4వ డివిజన్ హుస్సేన్‌పుర,సిరిపురం కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ గత కొంత కాలంగా ఈ కాలనీల్లోని ప్రజలు, మురుగు నీటి సమస్యతో బాధపడుతున్నరని వెంటనే డ్రైనేజీ నిర్మాణాలకు ప్రతిపాధన చేసి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అధికారులతో కలిసి డ్రైనేజీ నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. మురుగునీరు కాలనీల్లో, ఖాళీ స్థలాల్లో నిల్వకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బొమ్మకల్ సర్పంచ్ శ్రీనివాస్, కార్పోరేటర్ నుజహత్ ఫర్వీన్ అలీతో కలిసి సమస్యల పరిష్కారం కోసం చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ కిష్టప్ప, డిఈ మసూద్ ఆలీ, స్మార్ట్ సిటి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా రామగుండంను తీర్చిదిద్దుతున్నాం

### - నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా రామగుండంను తీర్చిదిద్దుతున్నామని నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లో 10లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రజాప్రతినిధులు చేపట్టి అభివృద్ధి కంటే తాను ఎమ్మెల్యేగా గెలిచాక అనతి కాలంలోనే



రామగుండం అభివృద్ధి దిశగా దూసుకెళ్లేలా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కోట్లాది రూపా యలతో రామగుండం నగరాన్ని, నియోజక వర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ బి.సుమన్ రావు, జిఎం ఎ.మనోహర్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు తాళ్ల అమృతమ్మ రాజయ్య, బదావత్ శంకర్ నాయక్, సాగంటి శంకర్, దాతు శ్రీనివాస్, నాయకులు అయిలి శ్రీనివాస్, పర్లపల్లి రవి, జెవి రాజు, నూతి తిరుపతి, మేడి సదానందం, పాశం శ్రీనివాస్ యాదవ్, ముస్కుల అనిల్ రెడ్డి, హరిహర నాయక్, పొయిల సంపత్, ప్రశాంత్ గౌడ్, సంధ్యారెడ్డి, చెలుకలపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇస్తున్న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామంలో నిర్మించిన 50 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీకై ఫిబ్రవరి నెలలో దరఖాస్తులను స్వీకరించగా, బూజునూరు గ్రామం



నుండి మొత్తం 171 దరఖాస్తులు రాగా, మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు బూజునూరు గ్రామంలో వచ్చిన దరఖాస్తులపై సోమ, మంగళవారాలలో సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా నిజమైన లబ్దిదారుల ఎంపికకై దరఖాస్తు చేసుకున్న ప్రతీ లబ్దిదారుని ఇంటి ఇంటికి వెళ్ళి విచారణ చేస్తున్నామని, వీరిలో ఇండ్లులేని నిజమైన నిరుపెదలను గుర్తించి తుది నివేదికను అందజేస్తామని గిరిధవర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిధవర్ రవితో పాటు సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉదయం కిడ్నాప్.. సాయంత్రం పెళ్లి

**- సంచలనం సృష్టించిన సంఘటన**





**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున కట్కూరి జ్ఞానేందర్ అలియాస్ జాన్(27) అనే యువకుడు ఇదే గ్రామానికి చెందిన గోలి శాలినిని కొన్ని రోజుల నుండి ప్రేమిస్తున్నాడు. గత సంవత్సరం యువతిని కిడ్నాప్ చేసి వివాహం చేసుకోగా శాలిని మైనర్ కావడంతో జాన్‌పై ఫోక్సో కేసు నమోదయి జైలుకు సైతం వెళ్ళాడు. శాలిని మేజర్ కావడంతో యువతిని సినీ ఫక్కీలో మరో ఇద్దరి సహాయంతో మంగళశారం ఉదయం కిడ్నాప్ చేశాడు. యువతి హనుమాన్ ఆలయంలో తండ్రి చంద్రయ్య సహాయంతో పూజలు చేసేందుకు రాగా కాపు కాసి కిడ్నాప్ చేసినట్లు చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా కిడ్నాప్‌ను పోలీసులు గుర్తించారు. యువతి తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు జాన్‌పై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. యువతి కిడ్నాప్ అయిన వార్త రాష్ట్ర వ్యాప్తంగా దావానంలో వ్యాపించడంతో మంత్రి కేటీఆర్ సీరియస్‌గా స్పందించారు. కిడ్నాప్ నిందితుల్ని సాయంత్రంలోపు పట్టుకోవాలని ఎస్పీని ఆదేశించారు. ఉదయం కిడ్నాప్ అయిన యువతిని సాయంత్రం వివాహం చేసుకున్నాడు. ఆలయంలో పెళ్లి చేసుకుని ఫోటోలు విడుదల చేయడంతో కిడ్నాప్ కథ సుఖాంతమైంది. ఏది ఏమైనా యువతి కిడ్నాప్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పెళ్లి చేసుకున్న జంట గంగాదర పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం.

# చిక్కాల రామారావును భారీ మెజారిటీతో గెలిపించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల, చిన్న లింగాపూర్, నరసింహులపల్లె, బస్వాపూర్, బద్దెనపల్లి గ్రామాలలో సిపిఐ నాయకులతో కార్యకర్తలతో సమావేశమై బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన సెస్ డైరెక్టర్ అభ్యర్థి చిక్కాల రామా రావుకు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరువా గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో చిక్కాల రామారావును గెలిపించా లన్నారు. ఒకమారు సెస్ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఉంది కాబట్టి విద్యుత్ సమస్యల పరి ష్కారానికి రామారావు కృషిచేస్తారని తెలిపారు. సెస్ వినియోగదారులు చిక్కాలకే ఓటు వేయా లని పేర్కొన్నారు. అలాగే జిల్లెల్ల గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమా వేశానికి జిల్లెల్ల గ్రామ సర్పంచ్ మాట్ల మధు మద్దతు తెలిపి చిక్కాల రామారావును గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పం చుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, గ్రామశాఖ కార్య దర్శి బచ్చెపల్లి శంకర్, బాగయ్య, శ్రీనివాసు, ఎల్లన్న, రామచంద్రం, బాలరాజు, రాములు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రస్మా నూతన కార్యవర్గం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం ప్రైవేటు పాటశాలల యాజ మాన్యాల నూతన కార్యవర్గం మంగళవారం ట్రస్మా మండల అధ్యక్షులు రాచర్ల రాజు ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలోని వాణి విద్యాలయం పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చందుర్తి మండల ట్రస్మా నూతన అధ్యక్షులుగా ఏనుగుల కృష్ణ, ఉపాధ్యక్షులుగా రాజూరి సద్గు ణచారి, కోశాధికారిగా కొడగంటి గంగాధర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ప్రైవేటు పాఠశాల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషిచేస్తామని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మండ లంలోని పాఠశాలలు విద్యను అందిస్తున్నాయని, విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రతినిత్యం కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



# గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాసరావు ప్రచారం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం చందుర్తి, మర్రిగడ్డ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ సెస్ డైరెక్టర్ అభ్యర్థి పొన్నాల శ్రీనివాసరావు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామన్నారు. విద్యుత్ సమస్యలతో పాటు రైతు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్‌లు తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు దారం బాల్‌రెడ్డి, కుమ్మరి మల్లయ్య, లింగాల మల్లయ్య, పత్తిపాక వెంకటేష్, మార్త గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# బీరువా గుర్తుపై ఓటువేసి సెస్ డైరెక్టర్‌గా గెలిపించాలి

**- చిక్కాల రామారావు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బస్వాపూర్, చిన్న లింగాపూర్, నరసింహు లపల్లె, బాలమల్లుపల్లె, రాళ్లపేట గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ సెస్ డైరెక్టర్ అభ్యర్థి చిక్కాల రామారావు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ బీరువా గుర్తుపై ఓటువేయాలని సెస్ వినియోగదారులను కోరారు. నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. గతంలో సెస్ చైర్మన్ చేసిన అనుభవం ఉంది కాబట్టి ప్రజలు మరొక్కసారి సెస్ డైరెక్టర్‌గా గెలిపిస్తే మండల ప్రజలకు అందుబాటులో ఉండి మంత్రి కేటిఆర్ దీవెనలతో సెస్ చైర్మన్‌గా అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జూపల్లి నాగేందర్‌రావు, పూర్మాని రామలింగారెడ్డి, పడగల రాజు, జూపల్లి రాజేశ్వరరావు, వేణుగోపాల్‌రావు, దుబ్బాక రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డను సెస్ డైరెక్టర్‌గా గెలిపించండి

**- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్**



**చందుర్తి, ప్రభాతవార్త :** సెస్ డైరెక్టర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బడుగు బలహీన వర్గాల అభ్యర్థి ఏనుగుల కనకయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ, మూడపల్లి, కట్టలింగంపేట, లింగంపేట గ్రామాలలో సెస్ ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బలహీన వర్గాల అభ్యర్థి ఏనుగుల కనకయ్య బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్‌గా సెస్ డైరెక్టర్‌గా ప్రజా జీవితంలో పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తి కాబట్టి మన మండలంలో సెస్ వినియోగదారులకు కనకయ్య సేవలందిచే భాగ్యాన్ని కల్పించాలన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక రైతు బిడ్డగా రైతుకు ఉండే సమస్యలు ఏంటో తెలిసినటువంటి రైతుకుండే సమస్యలు ఏంటో తెలిసినటువంటి రైతు కుటుంబంలో పుట్టిన బీసీ నాయకులు కనకయ్యను గెలిపించుకోవాల్సిన బాధ్యత చందుర్తి మండల సెస్ వినియోగదారులు అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, చందుర్తి మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, సర్పంచ్ నేతికుంట జలపతి, ఎంపీటీసీ మ్యాకల గణేష్, మాజీ జడ్పీటీసీ సభ్యులు పొదుపొడుపు లింగారెడ్డి, మాజీ సింగిల్విండో చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, అసెంబ్లీ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, యూత్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్; సీనియర్ నాయకులు వేల్పుల దేవస్వామి, బొంత సురేందర్‌రావు, బాణాల రవీందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, అంచ రామచంద్రారెడ్డి, దారం హనుమంతరెడ్డి, బాలు రెడ్డి, విఠల్, పురుషోత్తం, ముద్దలా రాము, అంజనీరావు, మ్యాకల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

**- సెస్‌ను సంరక్షించడం మనందరి బాధ్యత**

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి అధికార పార్టీపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సెస్ డైరెక్టర్లుగా సెస్ వినియోగదారులు గెలిపించాలని కోరారు. సెస్ కుంభకోణంలో మంత్రి కేటిఆర్‌కు వాటా ఉందని ఆరోపించారు. 1970వ సంవత్సరంలో అప్పటి పీఎం, సీఎం రైతుల కోసం నవంబర్ 1వ తేదీన సెస్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దేశంలో 5 సెస్‌లను ఏర్పాటు చేయగా అందులో సిరిసిల్ల సెస్ ఒక్కటి అని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు రైతుల కోసం ఏర్పాటు చేసిన సెస్‌ను ఇప్పుడున్న అధికార పార్టీ భ్రష్టు పట్టిస్తుందని స్పష్టం చేశారు. నామినేషన్ వేసిన అభ్యర్థులను బెదిరింపులకు గురిచేసి నామినేషన్లు విత్‌డ్రా చేసుకునేలా అధికార పార్టీ నాయకులు వ్యవహరించారని మండిపడ్డారు. ఉచిత విద్యుత్ పేరుతో జనాలకు కుచ్చుటోపీ పెట్టిన అధికార పార్టీ నేతలు సెస్ బరిలో ఉన్నామంటూ జనాల దగ్గరికి పోవడం సిగ్గుచేటు అన్నారు. సెస్‌లో గతంలో జరిగిన అవినీతిని రికవరీ చేయాలని అన్నారు. సెస్‌ను సంరక్షించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల నరసింగం, లింగాల భూపతి, మునిగల రాజు, చుక్క శేఖర్, భరత్, చోటు, బాలు, వాసు, సుద్దాల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలపై రోజుకు అత్యాచారం

## అనారోగ్యంలో నెంబర్ 01 తెలంగాణ
## బంగారు తెలంగాణ దొరల ఇంటికే పరిమితమైంది
## లక్షల కోట్ల బడ్జెట్‌లో బిసిల వాటా ఏది..?
## డా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర అధ్యక్షులు బహుజన్ సమాజ్‌పార్టీ

పెద్దపల్లి,ప్రభాతవార్త :

బంగారు తెలంగాణ దొరల ఇంటికే పరిమితమైందని, పేదలకు మాత్రం కనీసం ఇళ్లులేదు, ఇంటికి తలుపులు లేవని కడు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నారని డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపఇంచారు. 300ల రోజుల బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా 148 వ రోజు మంగళవారం పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన పెద్దకల్వల, ఉదయ్‌నగర్ ప్రాంతాల్లో ఆయన పర్యాటించారు. పేదల ఇళ్లను సందర్శించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలీసు ఉద్యోగాల్లో భాగంగా దేహదారుఢ్య పరీక్షలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. నూతనంగా లాంగ్ జంప్ పెంచి అభ్యర్తులు క్వాలిపై కాకుండా చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే నిబంధనలు సవరించి, లాంగ్ జంప్ దూరాన్ని నాలుగు మీటర్ల నుండి, 3.8 మీటర్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర



బడ్జెట్‌లో బీసీలకు లక్ష కేటాయించాల్సి ఉండగా, కేవలం ఆరు వేల కోట్లు కేటాయించి మిగిలిన డబ్బంతా లాక్కొని, కోటలు, సెక్రటేరియట్, ఇంద్రభవనాలు కడుతున్నారని విమర్శించారు. ఆత్మగౌరవ భవనాల పేరుతో బీసీలను మోసం చేస్తున్నారని తెలిపారు. తక్షణమే బీసీల రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కాంట్రాక్టులలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కువగా ఉందని తద్వారా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం మందులు కూడా ఉచితంగా ఇవ్వడం లేదని ఫలితంగా పిల్లలను చదువు మాన్పించి పనులకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన సందర్శించిన ఆయన హాస్పిటల్‌లో అనేక సమస్యలున్నాయన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పి, కేవలం 7వేలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. హాస్పిటల్‌లో, స్కానింగ్ సౌకర్యాలు లేవని, సాధారణ డెలివరీ కోసం ఒత్తిడి తెచ్చి పిల్లలను చంపుతున్నారని మండిపడ్డారు. రోగు లకు మందులు ఇవ్వలేని ప్రభుత్వం దేశంలోని నెం.1 అని చెప్పడం హాస్యాస్పదమన్నారు. పెద్దపల్లి లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులను కలిసి బహుజన రాజ్యంలో డ్రైవర్లకోసం సంక్షేమ బోర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రమాదానికి గురైన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లారీ స్పేర్ పార్ట్స్‌పై జిఎస్టి విధించడం అన్యాయమన్నారు. వెంటనే జిఎస్టి ఎత్తివేసి, లారీలకు పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. లారీలకు సింగిల్ పర్మిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ రోచుకోడానికి అధికారంలో వచ్చాయని, అందుకే దొరల పాలన అంతం చేసి పేదల రాజ్యం తెచ్చుకోవాలని, అందుకు ఏనుగు గుర్తుకు ఓటేసి బిఎస్పిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హనుమయ్య, నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి శేఖర్, అడ్వైజర్ మల్లేష్, నరేష్, మహిళా కన్వీనర్ స్వప్నగౌడ్, జోనల్ కన్వీనర్ సరిత, నియోజకవర్గ కన్వీనర్ శారధ, నియోజకవర్గ అధ్యక్షులు దుర్గయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

### - తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించాలి
### - సెస్ డైరెక్టర్ అభ్యర్థి జలగం ప్రవీణ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రతో పాటు పద్మనగర్, ఇందిరానగర్, సారంపల్లి, గండిలచ్చపేటలో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సెస్ డైరెక్టర్ అభ్యర్థి జలగం ప్రవీణ్ మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాట్ గుర్తుపై ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని పేర్కొన్నారు. ఒక్కసారి సెస్ డైరెక్టర్‌గా మండల ప్రజలు ఆశీర్వదిస్తే సెస్‌లో ఉన్న అవినీతిని అంతం చేస్తానని వెల్లడించారు. సెస్‌ను నాశనం చేసేవాళ్లను నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల నరసింగం, లింగాల భూపతి, ఆసరి బాలరాజు యాదవ్, మునగల రాజు, చుక్క శేఖర్, భరత్, చోటు, బాలు, వాసు, సుద్దాల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు నిధుల మంజూరు

వెల్గటూర్,ప్రభాతవార్త :



ధర్మపురి నియోజకవర్గంలో 6 మండలాల్లోని 36 గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరైనట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ప్రభుత్వానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రికి తమ సిఫారసు మేరకు ఇటీవల వినతిపత్రాన్ని మంత్రి అందజేశారు. గ్రామ పంచాయతీల్లో సమర్ధవంతమైన పరిపాలన నిర్వహణకు సౌకర్యంగా నూతన భవనాలు మంజూరు చేసినట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో 36 గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ధర్మపురి మండలంలో బురదేశ్‌పల్లి, బురుగుపల్లి, దుబ్బలగూడెం, గోవిందపల్లి, బుగ్గారం మండలంలోని గోపాలపూర్, వెల్గొండ, శెకల్ల, గొల్లపల్లి మండలంలోని గోవిందుపల్లి, చెందోళి, దమన్నపేట్, దట్నూర్, గంగాదేవిపల్లి, ఇబ్రహీంనగర్, ఇస్రాజ్‌పల్లి, వెల్గటూర్ మండలం లోని కిషన్ రావుపేట, రాజక్కపల్లి, కొత్తపేట, తాళ్లకొత్తపేట, పెగడపల్లి మండలం లోని బతికెపల్లి, నామపూర్, నర్సింహులపేట, ధర్మారం మండలంలోని బొమ్మారెడ్డిపల్లి, బొట్లవనపర్తి, చామనపల్లి, దొంగతుర్తి, కటికెన పల్లి, కిలవనపర్తి, కొత్తూర్, కొత్తపల్లి, లంబడితండా, మల్లాపూర్, పెర్కపల్లి, రచ్చపల్లి, రామయ్యపల్లి, సాయంపేట్, గ్రామపంచాయతీలకు నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరైనట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శంకర్ నందన్ గార్డెన్స్‌లో జరిగిన లక్ష్మి కాటన్ మిల్లర్ లెంకలపల్లి భాస్కర్ కుమారుడి రిసెప్షన్‌కి బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ అధ్యక్షుడు జి. రాజమౌళి, జమ్మికుంట మాజీ సర్పంచ్ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణశాఖ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్ హమాలీ సంఘం అధ్యక్షులు వొల్లాల శ్రీనివాస్, కాటన్ మిల్లర్ యుగేందర్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరష్, హౌసింగ్ బోర్డు ఇంచార్జ్ కడారి స్వామి, లెంకలపల్లి శరత్ కుమార్, ఆవుల తిరుపతి పాల్గొన్నారు.

## పతనం అవుతున్న పత్తి ధరలు

### -- గరిష్ట పత్తి ధర రూ. 7900

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈ సీజన్‌లో పత్తి ధరలు పెరిగినట్టే పెరిగి మళ్ళీ పతనం అవుతున్నాయి. సీజన్ ప్రారంభం నుండి పత్తి ధరలు ఆశాజనకంగా ఉండగా రైతులు ఆనందంగా ఉన్నారు. కానీ ఆనందం ఎన్నో రోజులు నిలువలేదు. పత్తి ధరలు ఇంకా పెరుగుతాయని రైతులు ఊహించగా కొద్దిపాటి తేడాతో పత్తి ధరలు కొన్ని రోజులు నిలకడగా కొనసాగుతూ కొన్ని రోజులు పెరుగుతూ మరికొన్ని రోజులు తగ్గుముఖం పడుతున్నాయి. పత్తి ధరలు రైతులను తగ్గుతాయా అనే సందిగ్ధంలో రైతులు కొట్టామిట్టాడుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చు తగ్గుల ప్రభావం వల్ల పత్తి ధరలు నిలకడగా ఉండలేకపోతున్నాయని వ్యాపారులు అంటున్నారు. మంగళవారం జమ్మికుంట మార్కెట్‌లో పత్తి గరిష్ట ధర రూ. 7900 పలికింది. మార్కెట్ యార్డుకు 54 వాహనాలలో రైతులు 569 క్వింటాళ్ళ విడి పత్తిని మార్కెట్‌కు తీసుకురాగా గరిష్ట ధర రూ. 7900, మోడల్ ధర రూ. 7800, కనిష్ట ధర రూ. 7200 పలికింది. 16 మంది రైతులు 24 క్వింటాళ్ళ గోనసంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. గోనెసంచుల్లో తీసుకువచ్చిన పత్తికి గరిష్ట ధర రూ. 7600, మోడల్ ధర రూ. 7500, కనిష్ట ధర రూ. 5000 చెల్లించి ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర రూ. 7900, కనిష్ట ధర రూ. 5000 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు.

## రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### -- నాబార్డ్ ఏజీఎం అనంత్

జమ్మికుంట, ప్రభాత వార్త:

రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డ్ ఏజీఎం అనంత్ అన్నారు. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కెవికెలో మంగళవారం జమ్మికుంట రైతు ప్రగతి రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహయ సహకార సంఘం లిమిటెడ్ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నాబార్డ్ ఏజీఎం అనంత్, ఆత్మ పిడి ప్రియదర్శిని పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాబార్డ్ ఏజీఎం అనంత్, ఆత్మ ప్రియదర్శిని మాట్లాడుతూ.... ఫ్లో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ యొక్క ప్రాముఖ్యత, దాని యొక్క ఉపయోగాలు, విధివిధానాలను వివరించారు. రైతులు సంఘటితంగా విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి, దానిని అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో రైతులు ఆర్థికంగా స్థిరంగా ఉంటారని వారు తెలిపారు. పిపిఓఎస్ విజయవంతంగా సాగాలంటే రైతుల మధ్య పరస్పర నమ్మకం, సహకారం, విశ్వాసం ఉండాలని అలాగే ఉగ్రమెఫూల్స్ కొనసాగుతాయని వారు వివరించారు. ఈ సమావేశానికి జమ్మికుంట సభ్యులతో పాటు వివిధ ఎఫ్‌పిఓ పిపిఓఎస్ డైరెక్టర్లు జమ్మికుంట హుజురాబాద్ ఉద్యానవన అధికారి బి. మంజువాణి, కెవికె శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డులో సినిమా షూటింగ్ సందడి

### - సినిమా నటుడు బ్రహ్మాజీతో సరదాగా పత్తి వ్యాపారులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డులో మంగళవారం సినిమా షూటింగ్‌తో సినిమా నటులు సందడి చేశారు. సినిమా షూటింగ్ కోసం వచ్చిన సినీ నటుడు బ్రహ్మాజీతో పత్తి వ్యాపారస్థులు వారితో ఫోటోలు దిగి కొద్దిసేపు సరదగా మాట్లా డుతూ ఆనందంగా సంతోషంగా ఉత్సహంగా గడిపారు. జమ్మికుంట ఆర్యవైశ్యులు సినిమా షూటింగ్ కోసం వచ్చిన సినీ నటులతో ఫోటోలు దిగి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమా షూటింగ్‌లో డైరెక్టర్ దయ నటీనటులు ఆమని, బ్రహ్మాజీ, ధన్య బాలకృష్ణ, సుధాకర్ రెడ్డి, మనీ, నిర్మాత రాజిరెడ్డి పాల్గొని మంగళవారం జమ్మికుంట పత్తి మార్కెట్‌లో బ్రహ్మాజీ పత్తి అమ్మే సన్నివేశాన్ని చిత్రీకరించారు.

## కుక్కల దాడిలో పలువురికి గాయాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని శ్రీరాముల పేట గ్రామానికి చెందిన బొబ్బల వెంకట్ రెడ్డి, బొబ్బల శంకర్ రెడ్డి అనే రైతులను సోమవారం రాత్రి కుక్కలు దాడి చేయగా తీవ్ర గాయాలుగా వారిని ఆసుపత్రికి తరలించారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకుని గ్రామంలో కుక్కలను వారి నుండి రక్షించాలని రాత్రివేళలో పొలాలకు వెళ్లాలంటే భయాందోళనలకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# బాహ్య ప్రపంచానికి తెలిసేలా మేళాలు దోహదపడతాయి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



ఆదివాసీ హస్తకళలు బాహ్య ప్రపంచానికి తెలిసేలా మేళాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో మంగళవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సీ హాలులో గిరిజన కో ఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఏర్పాటు చేసిన గిరిజన హస్తకళ ప్రదర్శనను ఖానాపూర్ శాసన సభ్యురాలు రేఖాన్యామ్ నాయక్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన కళాకారులు తయారు చేసిన హస్తకళ ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన హస్తకళలను రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల్లో మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా ఐటీడీఏ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ శిక్షణ సహాయ కలెక్టర్ పి. శ్రీజ, హస్తకళల మంత్రిత్వ శాఖ అధికారిని దివ్యారావు, ఆదిమ గిరిజన సలహా సంక్షేమ సంఘం అధ్యక్షులు కనక లక్కీరావు, ఎంపీపీ జయవంత్‌రావు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో యూత్ రాణించాలి: జడ్పీటీసీ

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



తలమడుగు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులుగా లింగంపల్లి గణేష్, మండల ఉపాధ్యక్షులుగా ఆఫ్రోజ్‌లకు మండలంలోని సుంకిడి గ్రామంలో మంగళవారం నియామక పత్రాలు కాంగ్రెస్ మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వరన, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అందజేశారు. అనంతరం నియామక పత్రంతో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గేల్లా గౌరమ్మ, వెంకటి, మండల కన్వీనర్ రాజేశ్వర్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు ప్రకాష్‌రావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్, ఎస్సీ సెల్ అద్యక్షులు అశోక్‌లు పాల్గొన్నారు.

## దశల వారీగా వార్డుల అభివృద్ధి

*ఆదిలాబాద్,ప్రభాతవార్త:*



కొంత మంది ప్రతిపక్ష నేతలు ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అనవసర రాధాంతాలకు దిగడం సరికాదని ఎమ్మెల్యే జోగురామన్న చేస్తున్న అభివృద్ధికి కేంద్రం నుంచి కూడా నిధులు తీసుకొచ్చేలా సహకరించాలని మున్సిపల్ చైర్మన్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల వార్డు నెంబర్ 13 సుభాష్‌నగర్ పార్ట్ ఆఫ్ సంజయ్‌నగర్ కలుపుతూ నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను ఎనిమిది లక్షల వ్యాయంతో స్థానిక కౌన్సిలర్ లక్ష్మణ్‌తో కలిసి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, వైస్ చైర్మన్ జయిర్ రంజాని, పట్టణ అధ్యక్షుడు అజయ్ డి.ఈ తిరుపతి, కౌన్సిలర్లు వెంకన్న, ధర్మపాల్, వేణుగోపాల్, సునీల్ పాల్గొన్నారు.

## సైనిక శిబిరాన్ని విజయవంతం చేయండి

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



జనవరి 17 నుంచి 26 వరకు జరిగే శ్రామ్నేర్, సైనిక శిబిరాన్ని విజయవంతం చేయాలని పూజ్య బంతే బుద్ధగోష్ పిలుపునిచ్చారు. మంగళవారం సమతా సైనిక దత జిల్లా నాయకులు విశ్వ భూషణ్ వాఘ్మారే ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నుంచి బైక్ మార్చ్ ఇంద్రవెల్లి వరకు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు మార్షల్ జుబాడే రవిచంద్ర, మార్షల్ కాంబ్లే రమాకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటనకులు మార్షల్‌రోహన్ బోధి కదం, మార్షల్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను తనిఖీ చేసిన డీఐఓ

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



తలమడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం జిల్లా డీఐఓ రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కళాశాలలో ల్యాబ్ గదులు, పలు రికార్డులను సందర్శించారు. విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఆయనతో పాటు ప్రిన్సిపాల్ మాధవరావు, లెక్చరర్స్ రమేశ్, సూర్యకాంత్, సచిన్, లింగన్న, కృష్ణలు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



పార్టీ అధిష్టానం దృష్టిలో పడాలన్న ఏకైక కారణంతోనే బీజేపీ నేతలు దుష్ప్రచాలకు పాల్పడుతున్నారని, అనవసర విమర్శలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ ఆజయ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పంపిణీ చేశారు. ఆదిలాబాద్ గ్రామీణం, జైనథ్, పట్టణ పరిధిలోని లబ్దిదారులకు పది లక్షల ఆరు వేల అయిదు వందల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, కౌన్సిలర్ అశోక్‌స్వామి, కోవా రవి, నాయకులు ధమ్మపాల్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశానికి ఆదర్శప్రాయంగా ఎదగాలి

**- ఎన్‌సీసీ కల్నల్ కేఎస్ బుద్వార్**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



75వ ఎన్‌సీసీ దినోత్సవ సందర్భంగా నవంబర్ 20వ తేదీన మొదలుకొని జనవరి 18 వరకు 3000 కిలో మీటర్లు కన్యాకుమారి నుంచి ఢిల్లీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన 19వ ఎన్‌సీసీ బెటాలియన్‌కు చెందిన కల్నల్ కేఎస్ బుద్వార్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ యూనిటీ ప్లేయ్ రన్ ప్రారంభమైంది. సోమవారం ఆదిలాబాద్ జిల్లాలోని ప్రవేశించి మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి 1550 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి జిల్లా పోలీసుల తరపున ఘనంగా స్వాగతం పలికారు. ఈఫ్లేమ్ రన్ ముఖ్యంగా యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని భవిష్యత్తును అత్యున్నత స్థాయికి ఎదగాలని రన్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మావల సర్పంచ్ డి. ప్రమీల, డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, 32 తెలంగాణ బెటాలియన్ కమాండెంట్ వికాస్, నలంద వైస్ ప్రిన్సిపల్ విజయ్‌గోపాల్, నలంద, విద్యార్థి ప్రభుత్వ ఉన్నత కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## కుమ్రం భీం విగ్రహ నిర్వహణ కమిటీ ఎన్నిక

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



మండలంలోని ధన్నోర (బి) గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కుమ్రం భీం విగ్రహ నిర్వహణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావు పేర్కొన్నారు. మంగళవారం ఆదివాసీ నాయకులతో పాటు గ్రామస్తులతో సమావేశమై పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. అధ్యక్షులుగా కాత్లే పృధ్వీరాజ్, ప్రధాన కార్యదర్శిగా మేస్రం జయరాం, కోశాధికారి గెడం బాలాజీ, సభ్యులు మహేష్, జంగు, మారుతి, రామారావు, గోవింద్, సుభాష్, రవికుమార్, గోవింద్, దేవూజీ, సోనేరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్మా జాకేశ్వర్, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షులు కొట్నాక్ బారిక్‌రాఉ, మండల అధ్యక్షుడు జుగనక భారత్, ప్రధాన కార్యదర్శి పుర్క హనుమంతు, శంకర్‌గూడ సర్పంచ్ తుమ్రం లక్ష్మణ్, నాయకులు మెస్రం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సాజిద్‌ఖాన్‌కు ఘన సన్మానం

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



డీసీసీ ఆదిలాబాద్ నూతన అధ్యక్షులుగా నియామకం అయిన సాజిద్‌ఖాన్‌ను జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ సెద్మకి ఆనంద్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సెద్మకి ఆనంద్‌రావు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ఆక్సిజన్ మ్యాన్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల ఆశాజ్యోతి, కార్యకర్తలు మా అధ్యక్షులు సాజిద్‌ఖాన్ అని సగర్వంగా చెప్పుకునే విధంగా ఈ రోజు మాకు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపెల్లి శ్రీధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకాంత్, బేల మండల ఎస్టీ సెల్ చైర్మన్ ఆత్రం దత్తు, మావల మండల ఎస్టీ సెల్ చైర్మన్ సెద్మకి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్ రెడ్డి**

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఆస్పత్రులలో గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి డాక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉట్నూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రి (సీహెచ్‌సీ)ని ఆదిలాబాద్ జిల్లా సహాయ శిక్షణ కలెక్టర్లు పి శ్రీజతో కలిసి ఆయన సందర్శించారు. ఆస్పత్రిలో ఓపీ నమోదు, చికిత్సల నిర్వహణ, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, వైద్యులు ఉపేందర్, దీపక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులపై కలెక్టర్ ఆగ్రహం



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : మన ఊరు మనబడి పనులు నత్తనడకన సాగుతుండడంతో సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనులపై నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిధులు మంజూరై ఆరు నెలలు గడుస్తున్నా పనులు జరుగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాల్లో ఎన్ని మంజూరయ్యాయి, టెండర్లు ఎన్ని పూర్తయ్యాయి, ఎన్ని నిధులు మంజూరయ్యాయని, రికార్డ్స్ తదితర వాటిపై మండలాల వారీగా పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకుని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికా రులపై తీవ్రమైన చర్యలు ఉంటాయని, గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, ఈఈపిఆర్ శంకరయ్య, ఆర్అండ్‌బి అశోక్, డిఈ తుకారామ్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మత్స్యకారులను వేధింపులకు గురిచేస్తే సహించేది లేదు

**- ముదిరాజ్ మహాసభ నేతల స్పష్టీకరణ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండలం ఇక్బాల్‌పూర్ గ్రామంలో ముదిరాజ్ మత్స్యకారులను వేధింపులకు గురి చేస్తున్న వీడీసీ నాయకులు తమ పద్ధతిని వెంటనే మార్చుకోవాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు బోడ్డ గంగాధర్ ముదిరాజ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సలెందర్ శివయ్య ముదిరాజ్‌లు స్పష్టం చేశారు. ఈమేరకు మంగళవారం రోజు నిర్మల్ డిఎస్పీ జీవన్‌రెడ్డిని కలిసి ఇక్బాల్‌పూర్ గ్రామంలో ముదిరాజ్‌లను వేధిస్తున్న విడిసి సభ్యుల తీరుపై ఫిర్యాదు చేశారు. చట్టపరంగా ముదిరాజులకు సొసైటీలో చేపలు పట్టే అధికారం ఉన్నప్పటికీ విడిసి అధ్యక్షునితో సహా గ్రామ సర్పంచ్ ఇతర సభ్యులు ముదిరాజ్ మత్స్యకారులను చేపలు పట్టకుండా అడ్డుచెప్పడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు కల్పించిన హక్కును కాలరాసే అధికారం విడిసికి లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ చట్టపరంగా ముదిరాజ్ మత్స్యకారులకు ఉన్న హక్కును హరించే అధికారం విడిసికి లేదన్నారు. ఈ విషయంపై సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడుతామని, ముదిరాజ్ మత్స్యకారులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్‌పూర్‌కు చెందిన మత్స్యకార సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని తేజాపూర్ గ్రామంలోని పాఠశాలను మంగళ వారం ఎంపీపీ పరిశీలించారు. అంతే కాకుండా పిల్లలు ఎలా చదువు తున్నారు అని అడిగి తెలుసు కున్నారు. పిల్లల యొక్క ప్రతిభను చూసి ఉపాధ్యా యురాలు రాజ్యలక్ష్మిని అభినం దించారు. అంతేకాకుండా మన ఊరు.. మనబడిలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా భాగ్యనగర్‌లో నిన్న గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారని, ధ్వంసిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం రోజు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రసమొల్ల అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకుని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ రాష్ట్రంలో, దేశంలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, దీనికోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, వెంటనే భాగ్యనగర్ దుండగులను పట్టుకుని శిక్షించాలని అధికారులకు డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్, మైన శ్రీనివాస్, నక్కల రాజన్న, మాల మహానాడు దాసరి రాజన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యాలయ భవన సముదాయ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**

నిర్మల్, ప్రభాతవార్త :



సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయం నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అన్నారు. మంగళ వారం ఆయాశాఖల సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగులు పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధితశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

ముధోల్, ప్రభాతవార్త :

గత మూడు రోజుల క్రితం బాసర ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి భాను ప్రసాద్ కుటుంబానికి న్యాయం చేయాలని బాసర ట్రిపుల్ ఐటీ ముఖద్వారం ముందు పిడిఎస్‌యు విద్యార్థి సంఘం, పివోడబ్ల్యు మహిళా సంఘం నాయకులు మంగళవారం రోజు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ధర్నా చేపట్టిన వారినట పోలీసులు అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింగరి వెంకటేష్, వాగ్మారే మహేందర్, పివోడబ్ల్యు మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిత మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే భాను ప్రసాద్ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, ఈ సంవత్సర కాలంలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసు కోవడం బాధాకరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్‌యు నాయకులు పాల్గొన్నారు.




నిర్మల్ వార్త

## నాగోబాను దర్శించుకున్న మాజీ డెయిరీ చైర్మన్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసీ ఆరాధ్య దైవం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువు దీరిన నాగోబాను మాజీ రాష్ట్ర డెయిరీ చైర్మన్ లోక భూమారెడ్డి, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్ వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, నాగోబా చిత్రపటాన్ని బహుకరించారు. ఈకార్యక్రమంలో హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలరి గోవర్ధన్‌రెడ్డి, గోక భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రావు పటేల్ కంటి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

**- మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్**

ముధోల్, ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక కంటి వైద్య సేవలు అందిస్తున్న గోపాల్‌రావు పటేల్ కంటి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయమని ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణ పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్‌లోని ఎల్‌వి ప్రసాద్ వారి బోస్లే గోపాల్‌రావు పటేల్ కంటి ఆసుపత్రి 26వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రి విశేషంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 603652 మందికి సమగ్ర కంటి వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు. కంటి ఆసుపత్రి నిబద్ధతకు నిదర్శనంగా దినదినం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. పక్క రాష్ట్రాల ప్రజలు ముధోల్ పట్టణంలోని కంటి ఆసుపత్రికి రావడం గర్వకారణంగా ఉందన్నారు. కంటి ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్ర చికిత్సలను చేసి అందుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ప్రవీణ్‌ను అభినందించి బహుమతిని అందించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వి ప్రసాద్ చైర్మెన్ డాక్టర్ ప్రశాంత్ గార్గె, డైరెక్టర్ డా.రోహిత్ ఖన్నా, హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ సోమశిలా మూర్తి, డా.వర్షారాటి, జెకన్ డేవిడ్ విలియం, అడ్మినిస్ట్రేటర్లు నరేష్, రాజశేఖర్, జోజి ప్రసాద్, సందీప్‌రావు, సాయన్న, వైద్యులు ఒంకార్, ఆయుషి, సుకన్య, సుమంత్, ఆసుపత్రి సిబ్బంది ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

## ... ఓటరు జాబితా పరిశీలకులు మహేష్ దత్

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

నూతన ఓటరు నమోదు ఓటరు జాబితా చేర్పులు, మార్పులు, తొలగింపుల కొరకు అందిన ప్రతీ దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించుకుని ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని ఓటరు జాబితా పరిశీలకులు మహేష్‌దత్ ఎక్క అన్నారు. మంగళవారం కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి బూత్ స్థాయి అధికారులకు వచ్చిన దరఖాస్తులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఓటు నమోదు, ఓటరు జాబితాలో పేరు, చిరునామా ఇతరాత్ర మార్పులు, చనిపోయిన వారి వివరాల తొలగింపు కొరకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రతీ దరఖాస్తుకు సంబంధిత ఆధారాలు జతపరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన ఓటు నమోదు కొరకు 19 వేల దరఖాస్తులు వచ్చాయని, జిల్లాలో 2 నియోజకవర్గఆలలో ప్రతీ బూత్ స్థాయి అధికారి, సూపర్‌వైజర్లు తమ పరిధిలోని ప్రతీ దరఖాస్తులు సంబంధిత ఇంటికి వెళ్లి వివరాలు పరిశీలించి అర్హులైన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఓటరు జాబితాలో వివరాలు కలిగి ఉండి మరణించిన వారి గ్రామంలో, కుటుంబ సభ్యులను విచారించి నోటీసులు జారిచేసి తొలగింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటి వరకు 80 శాతం దరఖాస్తులను పరిష్కరించి ఈఆర్‌ఓ లాగిన్‌లో నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని 3 రోజులలో పూర్తి చేస్తామని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయడంలో భాగంగా రాజకీయ నాయకులు పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో జాబితా రూపొందించడంలో పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం ఓటరు జాబితా పరిశీల కులు జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎయిర్ బెలూన్ థియేటర్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి సందర్శించి కొంతసేపు సిమినాను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ థియేటర్ ప్రాంగణంలో ఫుడ్ కోర్ట్, దుకాణ సముదాయాల నిర్మాణము, పిల్ల పార్క్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ రామ్ మోహన్, జలీల్, బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్‌లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులకు భూమిపూజలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

మండలంలోని పలు గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు ప్రజా ప్రతినిధులు భూమిపూజ చేశారు. మంగళవారం మండలంలోని రహపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త రహపల్లిలో సీసీ రోడ్డు పనులకు తెరాస రాష్ట్ర సహాయ కార్యదర్శి ,జడ్పిటిసిల జిల్లా ఫోరం అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి అరిగెల మల్లికార్జున్‌లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుందన్నారు. అదే విధంగా గుండి గ్రామంలోని రాసిపెల్లి వాడలో గ్రామ పంచాయతీ నిధుల నుండి 3 లక్షల రూపాయలతో డ్రైనేజి ఏర్పాటుకు మార్కెట్ కమిటి చైర్మన్, ఎంపిటిసి మల్లేష్, సర్పంచ్ అరుణ రవీందర్‌లు కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని నర్సరీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైస్ ఎంపీపీ సుంకరి పెంటు, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ దాంపెల్లి శ్యామ్‌రావు, గుండి మాజీ ఎంపిటిసి జబరి రవీందర్, వార్డు సభ్యులు రాస్పెల్లి మోమన్, బట్టుపెల్లి ప్రవీణ్, చెన్నవేని మల్లేష్, నాయకులు జబరి రాజు, టీఏ కమలాకర్, ఈసీ , గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు రోడ్డు భద్రత నిబంధనలు తెలుసుకోవాలి

## ... ఎస్ఐ రజనీకాంత్

పెంబి,ప్రభాతవార్త :

రైతులు పంట సాగులో భాగంగా చేపట్టే వివిధ .పనులు రోడ్డు భద్రతతో ముడిపడి ఉంటాయని, కావున ప్రతీ ఒక్క రైతు కూడా తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని పెంబి ఎస్ఐ రజనికాంత్ అన్నారు. మంగళవారం పెంబి రైతు వేదికలో వ్యవసాయ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై రైతుకలు అవగాహన కల్పించారు. రోడ్డుపై నేరుగా కేజ్‌వీల్ వేసుకుని ట్రాక్టరన నడిపించడం వల్ల రోడ్లు పాడైపోతాయని అటువంటి వారిపై రోడ్డు భద్రత ఉల్లంఘన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పంట కోతల అనంతరం ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టడం కూడా నేరమని, దురదృష్ట వశాత్తుగా రోడ్లపై పోసిన ధాన్యం వల్ల ఎవరైనా ప్రమాదానికి గురైతే ధాన్యం ఆరేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సైబర్ క్రైం గురించి ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాజ్‌కుమార్, గంగాజల, పోచంపల్లి సర్పంచ్ నరేష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# లింగ వివక్షత లేని సమాజం ఏర్పాటుకు కృషి చేద్దాం

వాంకిడి,ప్రభాతవార్త :

వాంకిడి మండలంలోని బెండర గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపల్ స్వామి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆదేశ్యాల మేరకు లింగ వివక్షత పై అవగాహన సదస్సు పర్చువల్ విధానం ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో లింగ వివక్షత అనేది చూపకూడదని దానిపై అవగాహన సదస్సులు ప్రభుత్వం, పోలీసుశాఖ చేపడుతుందన్నారు. స్త్రీలు, పురుషులు అందరూ సమానమేనని ఎవరిని చులకనగా చూడొద్దని అందరూ సమానని అన్నారు. అవగాహన ద్వారా తెసుకున్న సమాచారాన్ని తమకు తెలిసిన వారికి అర్థమయ్యేలా చెప్పాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ ఏహెచ్‌టియు బిజుమన్, షీటీం కానిస్టేబుల్ స్వప్న, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతులు

మంచిర్యాల,డిసెంబర్20,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత



ఎంసెట్-2023 శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రెంటాల రవికుమార్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... డిసెంబర్ 20 నుండి ఎంసెట్ పరీక్ష ముందు రోజు వరకు జరిగే ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని, పది వేల లోపు మంచి ర్యాంకులు సాధించడం ద్వారా సాంకేతిక విద్యను అభ్యసి ంచాలని విద్యార్థులకు సూచించారు. అంతే కాకుండా జేఈఈ మెయిన్స్ ,జెఈఈ అడ్వాన్స్‌డ్ లాంటి పరీక్షలకు కూడా విద్యార్థులు సన్నద్ధమై అత్యుత్తమ ర్యాంకులతో ఐఐటి,ఎన్ఐటి,ఐఐఐటి కళాశాలలల్లో సీట్లు సాధించి ఉన్నత విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.నగేష్,పి.సత్యనారాయణ, భోజన్న, మహేశ్వరి, సునంద,రమ్యశ్రీ,జ్యోతి,విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీపోతురాజు ధర్మరాజు పూజ మహోత్సవ పోస్టర్లు విడుదల

కెరమెరి,ప్రభాతవార్త :

కెరమెరి మండలంలోని ఇందపూర్ గ్రామ పంచాయతీ పరిధి ఉత్తూర్‌పెట్‌లో గల ఆదివాసి కోలాం గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ



పోతురాజు ధర్మరాజుల పూజ మహోత్సవ పోస్టర్లను మంగళవారం పోతురాజు దేవస్థానంలో కమిటి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేది జనవరి 5 నుండి 7 వరకు పోతురాజు దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ పోతురాజు ధర్మరాజుల పూజ మహోత్సవం జరుగుతాయని తెలిపారు. పూజ మహోత్సవాల సందర్భంగా జనవరి 6వ తేదీ రోజున కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ టీము పేరు నమోదు చేసి రూ. 251 చెల్లించాలన్నారు. గెలుపొందిన జట్లకు మొదటి బహుతిగా రూ. 7777 రూపాయిలు రెండవ మహుమతిగా రూ. 5555 నగదు ఇస్తామని పేర్కొన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్ సిడాం ధర్ము, కోకన్వీనర్ సిడాం భీంరావు, అధ్యక్షుడు సిడాం రాజు, గౌరవఅధ్యక్ష/డు సిడం గంగు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

జైనూర్,ప్రభాతవార్త :

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి సభ్యుడు, ఆసిఫాబాద్ నియోకవర్గ నాయకుడు



డాక్టర్ గణేష్ అన్నారు. మంగళవారం మండలంలోని డబోలి, మార్లవాయి,సోయినూర్ గ్రామ పంచాయతీల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని, మీరు ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులపై ఉన్న రైతు రుణం ఏకకాలంలో రూ. రెండు లక్షలు మాఫీ చేస్తామని అన్నారు. ఉపాధిహామీ జాబ్‌కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి వెయి రూపాయలు అందించే పథకం అమలు చేస్తామని అన్నారు. ఉపాధిహామీ జాబ్‌కార్డు కలిగిన కుటుంబాలను రూ.1000 అందించే పథకంకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల అధ్యక్షుడు ముఖిద్, పార్టీ సినియర్ నాయకుడు రరఫిక్, యువ నాయకుడు తోఫిక్, కోటేష్, షేక్ ఇస్లాం పాల్గొన్నారు.

## బీజేపి నూతన మండల కమిటి ఎన్నిక

బెజ్జూర్,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవార బీజేపి నూతన మండల కమిటిని



దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, మండల ఇంచార్జి రేవూరి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు జాడి దిగంబర్ తెలిపారు. ఉపాధ్యాక్షులుగా రమేష్, తిరుపతి, శ్రీనివాస్, సంతోష్‌చారి, ప్రధాన కార్యదర్శులుగా ఉమ్మెర బాలకృష్ణ, మురళీగౌడ్, కోశాధికారిగా బషీర్‌ఖాన్, యువమోర్చా సత్యవాన్, మహిళా మోర్చా బుజ్జి, కిసాన్‌మోర్చా రాజారాం,ఎస్సీ మోర్చా లింగాల శంకరయ్య, గిరిజన మోర్చా రామయ్య,మైనార్టీ మోర్చా అన్వర్‌ఖాన్, బీసీ మోర్చా తిరుపతి గౌడ్, మరో ఐదుగురిని కార్యదర్శులుగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్క బీజేపి కార్యకర్త పార్టి నిబంధనలకు కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి సూచించారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

జైనూర్,ప్రభాతవార్త :

మండలంలోని జంగా గ్రామానికి చెందిన మొతెవార్ (29) అను యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటింభీకులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంట్లో చిన్నపాటి గొడవలతో 20 రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. విషయం గమనించిన కుటింభీకులు చికిత్స కోసం రీమ్స్‌కు తరలించగా అప్పటి నుండి చికిత్స పొందుతున్న సాగర్ పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం మృతిచెందినట్లు కుటింభీకులు రోధిస్తు తెలిపారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతులు

మంచిర్యాల,డిసెంబర్20,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత ఎంసెట్-2023 శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రెంటాల రవికుమార్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... డిసెంబర్ 20 నుండి ఎంసెట్ పరీక్ష ముందు రోజు వరకు జరిగే ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని, పది వేల లోపు మంచి ర్యాంకులు సాధించడం ద్వారా సాంకేతిక విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. అంతే కాకుండా జేఈఈ మెయిన్స్,జెఈఈ అడ్వాన్స్‌డ్ లాంటి పరీక్షలకు కూడా విద్యార్థులు సన్నద్ధమై అత్యుత్తమ ర్యాంకులతో ఐఐటి,ఎన్ఐటి,ఐఐఐటి కళాశాలల్లో సీట్లు సాధించి ఉన్నత విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.నగేష్,పి.సత్యనారాయణ, భోజన్న,మహేశ్వరి, సునంద,రమ్యశ్రీ,జ్యోతి,విద్యార్థులు, పలువురు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జారత కరపత్రాల విడుదల

కెరమెరి,ప్రభాతవార్త :

కెరమెరి మండలంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ పెందోర్



మోతిరావు, ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ మండల అధ్యక్షుడు కుమ్రం భీంరావు, స్థానిక సర్పంచ్ జగన్నాథ్‌రావు కలిసి శ్రీశ్రీశ్రీ ఓంరాజ్ వంగే వూరి భీమ్యాక్ స్వామి చట్టి జాతర కరపత్రాలను విడదుల చేశారు. అదే విధంగా జోడేఘాట్ గ్రామ పంచాయతీ చిన్నపత్నపూర్ గ్రామానికి ఈనెల 25వ తేదీ నుండి 27 వరకు జరిగే జాతరకు రావాలని ఆలయ కమిటి సభ్యులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడావి రఘునాథ్ పటేల్, కుర్సెంగ దందు, పూసం భీమ్‌రావు, కుడ్మెత సోము, ఎండి సిరాజ్, మడావి రాజు, దేవాలయ కమిటి చైర్మన్ ఆత్రం ధర్ము, పెద్దభీము, ఆత్రం ముత్త, సిడం భీమ్‌రావు, ఆత్రం మారుతి, సిదం గుండయ్య, సోనేరావు, పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు ప్రభుత్వ విప్ బాల్కసుమన్ రాక

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ప్రభుత్వ విప్ బాల్క సుమన్ బుధవారం జిల్లా కేంద్రానికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో




భాగంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణీలకు అందిస్తున్న కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఉదయం 11 గంటలకు పోషకాహార లోప నివారణ కిట్ల (న్యూట్రిషన్ కిట్) పంపిణి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కిట్‌లో ఏడు రకాల వస్తువులు ఉంటాయని దీని విలువ రూ. 2 వేల వరకు ఉంటుంది తెలిపారు.

# మంచిర్యాల వార్త

## ఈనెల 31వరకు అక్రమ లే అవుట్లను తొలగించాలి

### - జిల్లా పాలనాధికారి ముషారఫ్ పారూఖీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఈనెల 31వ తేది వరకు తహసిల్దార్లు ప్రతీరోజు నాలుగు మండలాలను పర్యటించి మండలాల వారీగా రిపోర్ట్‌చేస్తూ అక్రమంగా ఉన్న లే అవుట్లను తొలగించాలని జిల్లా పాలనాధికారి తహసిల్దార్లను ఆదేశించారు. సబ్ రిజిస్ట్రేషన్ అధికారులు నిరభ్యంతరపత్రం జిల్లా పాలనాధికారి అనుమతి



లేనిదే రిజిస్ట్రేషన్ చేయరాదని పాలనాధికారి ముషారఫ్ పారూఖీ అన్నారు. జిల్లా పాలనాధికారి సమావేశంలో తహసిల్దార్‌లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాఆరు. ప్రభుత్వ భూములలో అక్రమ లే అవుట్లను తక్షణమే తొలగించి ఫోటో పంపాలని, ఇలాంటివి జిల్లాలో, మండలాల్లో ఎన్ని ఉన్నాయో గుర్తించాలని, నామ్స్ ప్రకారంంగా ఉన్నాయా లేదా అని పరిశీలించాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పకడ్బందీగా నిర్వహించాలని, కొత్త చట్టం ప్రకారం నిబందనలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబు, డిఆర్‌వో ఇంచార్జి లోకేష్, రెవెన్యూ డివిజన్ అధికారులు స్రవంతి, రవికుమార్, రత్నాకర్, తహసిల్దార్‌లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అవగాహనతో ధాన్యాన్ని మ్యాచర్ ద్వారా చూసుకోవాలి

### -తాడ్వాయి వ్యవసాయ అధికారిణి భవాని

తాడ్వాయి, ప్రభాతవార్త :

తాడ్వాయి మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు పరిశీలించారు. దామరవాయిని సందర్శించి మ్యాచ్ ద్వారా ఏర్పాటు చేసిన సమ్మక్కసారలమ్మ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో ఆరబోసిన ధాన్యాన్ని రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈవో భవాని మాట్లాడుతూ .. రైతులు తీసుకువచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఆవరణలో ఆరబోసి తేమ లేకుండా చేసుకని మ్యాచర్ ద్వారా పరీక్షించుకున్నట్లు అయితే రైతుల ధాన్యం మెరుగుపడేది తెలుస్తుందన్నారు. దీంతో ధాన్యం తూకం ఏ విదంగా వస్తుందో సులభ పద్దతిలో తెలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి లోటుపాట్లు అరమెరికలు ఉన్నా సమస్యను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులు, అధికారి దృష్టికి తెచ్చినట్లయితే విషయాన్ని అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ క్రమంలో రైతులందరూ అవగాహన చేసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్కసారలమ్మ కొనుగోలు కేంద్రం నిర్వహకులు, మోరె భిక్షపతి, రైతులు, అప్పాజీ తిరుపతి, రంజిత్‌కుమార్, చుట్టుపక్కల ఏరియాల పరిధి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్‌గాడ్గె 66వ వర్ధంతి

బెజ్జూర్ ,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం సంత్‌గాడ్గె మహరాజ్ 66వ వర్ధంతిని గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గాడ్గె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన తన 29వ ఏట కుటుంబాన్ని త్యజించి దేశ స్వచ్ఛత కోసం దేశ పర్యటన చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో యువకులు దేవనపల్లి నరేందర్, పొన్న ప్రవీణ్, పొన్న రాకేష్,కార్తీక్,సల్మాన్,సురేష్, రాకేష్, పాల్గొన్నారు.



# శివరాత్రి పండుగలోగా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వేములవాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

**- మంత్రి కల్వకుంట్ల తారక రామారావు**



**వేములవాడ, ప్రభాతవార్త :** వచ్చే శివరాత్రిలోగా వేములవాడ పట్టణంలో ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ఆధ్యాత్మికత, సుందరీకరణ ఉట్టిపడేలా పూర్తిచేసి వేములవాడ ముఖచిత్రం మారేలా చూడాలని రాష్ట్ర మంత్రి కే.తారక రామారావు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ మున్సిపల్, మిషన్ భగీరథ ఇంజనీర్లు, ప్రజారోగ్య విభాగం ఇంజనీర్లు, విటిడిఎ అధికారులతో మంత్రి కేటిఆర్, స్థానిక శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబుతో కలిసి వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. వేములవాడ పట్టణంలో మూలవాగు బండ్ సుందరీకరణ, లైటింగ్ పనులు, వాల్ ఆర్ట్ పనుల మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలన్నారు. ప్రగతిలో ఉన్న జంక్షన్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వేములవాడ పట్టణంకు వచ్చే అప్రోచ్ రోడ్లతో పాటు ప్రధాన రోడ్లు హరిత శోభలను సంతరించుకోవాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. పురోగతిలో ఉన్న అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. వేములవాడ పట్టణంలో ఉన్న ప్రధాన రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను, మురుగు నీటి కాలువల మరమ్మత్తుల పనులను పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి ఇంజనీర్లకు మంత్రి సూచించారు. శివరాత్రి పర్వదినంను వైభవోపేతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టణంలో ఇంకా ఏమైనా అభివృద్ధి ప్రణాళికలు ఉంటే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడమే తెరాస ప్రభుత్వ లక్ష్యం



**రుద్రంగి, ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ నిధులచే నూతనంగా నిర్మించిన కస్తూర్బా పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో విద్యా సంబంధిత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రుద్రంగిలో ప్రారంభించిన కస్తూర్బా పాఠశాలకు సీసీ రోడ్డు మంజూరు కోసం, అలాగే స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ లైబ్రరీల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరగా తప్పకుండా మంజూరు చేయించి సంక్రాంతిలోపు మంజూరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వివిధ రకాల పెన్షన్లను మంజూరు చేసి అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో 14 గ్రామాల ప్రజలు ఆయా గ్రామాల సర్పంచులు తమ గ్రామాలను తెలంగాణలో కలపాలని వేడుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే తెలంగాణ అభివృద్ధికి నిదర్శనమన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటలు విద్యుత్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. నేడు సెస్ ఎలక్షన్లు నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను వినియోగదారులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అలాగే ఫిబ్రవరి నెలలో రుద్రంగి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసి పనులను ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన జూనియర్ కళాశాల భవనాన్ని నూతన భవన నిర్మాణం కొరకు త్వరలోనే నిధులు మంజూరు చేసి నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఏర్పడిన రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 123 కోట్లతో విద్యా సంబంధిత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఇతర పార్టీ వాళ్ళు భయంతో తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డి, ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య పాల్గొన్నారు.

# రైతు వేదికలు.. నిర్వహణకు నిధులు

**- రైతులకు పూర్తిస్థాయిలో సేవలకు సిద్ధం - హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

**- రైతులకు అందుబాటులో వ్యవసాయాధికారులు**




**కోనరావుపేట,ప్రభాతవార్త:** రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండడంతో పాటు పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, అవగహన సదస్సుల కోసం రైతు వేదికలు సిద్దంగా ఉన్నాయి. రైతులకు వ్యవసాయ అధికారులు పూర్తి స్థాయిలో సేవలందించేందుకు క్లస్టర్‌గా తయారు చేసి, రైతు వేదికలను నిర్మించిన ప్రభుత్వం కొంత కాలంగా వాటిని నిర్వహణకు నిధులు ఇవ్వకపోవడంతో వ్యవసాయాధికారులు ఇబ్బందులు పడ్డారు. దీంతో రైతులకు పూర్తి స్థాయిలో సేవలందించడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో ఈ వేదికలు వద్దనీ, గ్రామ పంచాయతీల వద్దనే రైతులకు వ్యవసాయానికి కావాల్సిన సూచనలు,సలహాలు అందించారు. కానీ ప్రభుత్వం పక్షం రోజుల క్రితం రైతు వేదికల నిర్వహణ కోసం ఐదు నెలలకు సంబంధించిన బిల్లులను మంజూరు చేసింది. దీంతో ఏఈవోలు రైతు వేదికల్లో రైతులు నిత్యం అందుబాటులో ఉంటూ రైతులకు సేవలందించారు. వేదికల్లో కనీసవసతులు కల్పించేందుకు ఒక్కో వేదికకు నెలకు రూ.9 వేల చొప్పున ఖర్చు చేసుకునే ఆవకాశం కల్పించింది. ఐదు నెలలకు సంబంధించిన నిధులు కోనరావుపేట మండలంలో ఉన్న ఆరు రైతు వేదికలుకు నిధులు అందనున్నాయి. ప్రస్తుతం వీటిని జిల్లా వ్యవసాయాధికారికి నిధులు జమ చేశారు. త్వరలోనే క్లస్టర్ల వారిగా నిధులను విడుదల చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రైతు వేదిక పేరిట బ్యాంకుల్లో పొదుపు ఖాతా తీయాల్సి ఉండగా, ఏఈవోలు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం డీఏవో పర్యవేక్షణలో నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. రైతులకు పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు వేదికలను నిర్మాణం చేపట్టగా, వాటిని మరింతా రైతులకు సేవలందించేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోనున్నది. 5 వేల ఎకరాలకు ఒకటి చొప్పున మండలలో ఆరు రైతు వేదికలను నిర్మాణం చేపట్టారు. ఒక్కో దానికి దాదాపు రూ.25 లక్షల వరకు ఖర్చు చేశారు. బిరువా,కుర్చీలు,బల్లాలు,మైకుసెట్ తదితర సామాగ్రిని సమకూర్చారు. కానీ పారిశుద్ధ్యం, తాగు నీరు, విద్యుత్ తదితర వసతుల కల్పనకు నిధుల లేమి గత కొద్ది రోజులుగా ఇబ్బందులు పడ్డారు. 2020లో రైతు వేదికలకు నెలకు రూ.2 వేల చొప్పున ఖర్చుల కోసం అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. తొలియేడాది ఇచ్చిన ప్రభుత్వం తర్వాత ఆ ఊసే ఎత్తలేదు. దీంతో ఏఈవోలు రైతు వేదికల్లో ఇబ్బందులు పడ్డారు. వేదికలకు యధావిధిగా నిధులు కేటాయిస్తే, ప్రతి రోజు ఏఈవోలు వేదికలో రైతులకు పంటల సాగు పై అవగహన సదస్సులు నిర్వహించిన అనంతరం క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలనకు వెళ్లాల్సి ఉండేది. కానీ నిధుల లేమితో ఏఈవోలు విధులు నిర్వహించేందుకు అవస్థలు పడ్డారు. దానిని గమనించిన ప్రభుత్వం ఐదు నెలలకు సంబంధించిన నిధులు విడుదల చేయడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వచ్చిన నిధులతో వేదికల్లో పరిసరాల పరిశుభ్రత, వారానికి రెండు సార్లు, శాస్త్రవేత్తలు, అధికారులతో అవగహన సదస్సులు నిర్వహించే అవకాశం ఏర్పడింది. రైతు బంధు సభ్యులు సైతం తమ భాగస్వామ్యాన్ని సహచరులతో పంచుకునే అవకాశం ఉంది. ప్రతి నెల విద్యుత్ చార్జీల కోసం రూ. వెయ్యి, తాగు నీటి కోసం రూ.500లు, స్టేషనరీ, జిరాక్స్ ఖర్చుల కోసం రూ. వెయ్యి, రైతు శిక్షణ శిబిరాలు రూ. 2 వేల 500లు, ఊడ్చే వారికి రూ.3వేలు, తదితరల ఖర్చుల కోసం రూ.వెయ్యి ఖర్చు చేసుకునేందుకు వీలు ఉంటుంది.

**రైతులకు పూర్తిసాయిలో సేవలందిస్తాం..**

**- వెంకట్రావమ్మ, మండల వ్యవసాయాధికారి కోనరావుపేట**

నిధులు కేటాయింపుతో రైతులకు పూర్తి స్థాయిలో సేవలందించేందుకు వీలుటుంది. గతంలో కూడా రైతులకు అందుబాటులో ఉన్నప్పటికి, ఏఈవోలు కొంత ఇబ్బందులు పడ్డారు. కానీ క్లస్టర్లకు నిధులు మంజూరు చేశారని తెలిసింది. కానీ ఆ నిధులు జిల్లా వ్యవసాయాధికారికి జమ అయినట్లు తెలిసింది. ఏఈవోలు బిల్లులు పంపించడంతోనే నిధులను విడుదల అయ్యే అవకాశం ఉంది. రైతు వేదికలు మాత్రం రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి.

## ఎస్‌యూ డిగ్రీ పరీక్షల్లో 5గురు డిబార్

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** శాతవాహన యూనివర్సిటీ (ఎస్‌యూ) కరీంనగర్, డిగ్రీ పరీక్షల్లో 5గురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్.శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలోని శాతవాహన యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన డిగ్రీ మూడవ,ఐదవ సెమిస్టర్ పరీక్షలకు 40,412 మంది విద్యార్థులకు గాను 38,207 మంది హాజరైనట్లు తెలిపారు. 2205 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు వెల్లడించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజి గంబిరావుపేటలో ఇద్దరు, ఎస్ఎల్ఎన్ఎస్ఎ కళాశాల ధర్మపురిలో ముగ్గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడినట్లు ఆయన పేర్కొన్నారు. మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడిన 5గురు విద్యార్థులను డిబార్ చేసినట్లు తెలియజేశారు.

# మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు తెలంగాణలో కలపమంటున్నారు

**- సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి**

**- దేశంలోనే 24 గంటల కరెంటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ**

**- రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్**



**వేములవాడ, ప్రభాతవార్త :** మహారాష్ట్రలోని 14 గ్రామాలు తెలంగాణలో కలపమంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి ఇదే నిదర్శనమని రాష్ట్ర మంత్రి కేటిఆర్ అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి కేటిఆర్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు 13 మండలాల్లో 2 మున్సిపాలిటీల్లో 44 సబ్ స్టేషన్‌లో మాత్రమే ఉండేవని, స్వరాష్ట్ర సాధన అనంతరం 51 కోట్ల రూపాయలతో కొత్తగా 34 సబ్ స్టేషన్లు, అదనంగా 2 స్టేషను ఏర్పాటు చేశామన్నారు. దేశంలోనే 24 గంటలు కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. 2014 కంటే ముందు కరెంటు ఉంటే వార్త ఇప్పుడు పోతే వార్త అని, దేశంలోనే ఇంటింటికి నల్లాలు ఇచ్చి ఆడబిడ్డల కష్టం తీర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. మూటవాయే ముల్లె వాయే మూలవాగు వెనుకకు పాయే అని ఆనాడు వార్తలు వస్తుండే...ఇప్పుడు మూలవాగులో బ్యాక్ వాటర్ ఉంటుందన్నారు. 66 లక్షల మందికి 65 వేల కోట్లు చేతుల పెట్టిన ఘనత సీఎం కేసీఆర్ ఒక్కడికే సాధ్యమైందన్నారు. గతంలో రాజన్న గుడికి వస్తే పదవులు పోతాయని దేవున్ని బదనాం చేసేవారని, కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వేములవాడ వచ్చి దర్శనం చేసుకోలేదా అన్నారు. నిజంగా బండి సంజయ్ దేవుడి భక్తుడివైతే రాజన్నకు 100 కోట్లు ఇవ్వాలన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో తెలంగాణ లాంటి పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. 20 ఉత్తమ గ్రామపంచాయతీలు ఎక్కడ ఉన్నాయి అంటే 19 తెలంగాణలోనే ఉన్నాయని వాళ్లే చెబుతారని అన్నారు. మళ్లీ తెలంగాణను బదనాం చేస్తున్నారని, సోషల్ మీడియా వచ్చాక ఎవడికి వాడే హీరో అయ్యాడని, తిట్లతో ఓట్లు రాలవని అభివృద్ధి ప్రజల ముందు కనబడుతుంది కాబట్టి ప్రజలు బిఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. డాక్టర్‌లు నర్సులను డయాలసిస్ ఏర్పాటు చేయమని ఎమ్మెల్యే కోరారని త్వరలోనే పంపిస్తా అన్నారు. 46 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని, బీడీ కార్మికులకు 2 వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. 24 నుండి 7600 కోట్లతో రైతుబంధు ఇస్తామని, రజకులు నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంటు ఇస్తున్నామని, 1 లక్ష 35 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందన్నారు. హన్మాజీపేట నక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేస్తామని, 5 కోట్ల రూపాయలతో సినారె కళాభవనానికి శంకుస్థాపన చేసుకున్నామని, శివరాత్రికి వచ్చే భక్తులకు సుందరీకరణ చేసి ఆహ్లాదాన్ని అందిస్తామన్నారు. వేములవాడ అయినా సిరిసిల్ల అయినా నాకు ఒకేట అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం, తెరాస జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, తెరాస నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ సెస్ డైరెక్టర్ అభ్యర్థులు పాల్గొన్నారు.